ఆంధ్రభూమి

# సినిమా పత్రిక

24.4.1982

వెల రూ. 1-25



Printed at Shilpi Graphics (P) Ltd, Secunderabad, Phone 75675.

జయసుధ 'రాముడు కాదు కృష్ణుడు' ▼



▼ యన్.టి.ఆర్, శ్రీదేవి, రాధిక, కృష్ణ 'వయ్యారి భామలు - వగలమారి భర్తలు'



# సినిమా పత్రిక

బాంబేడయింగ్

# అందాలపోటీ

## పోటీ నియమ నిబంధనలు

1. పోటీలో 16–22 మధ్య వయసుగల యువతీయువకులు మాత్రమే పాల్గొనాలి. 2. ఈ క్రింద ఇచ్చిన కూపన్ ఎలో వివరాలు పూర్తిచేసి దాంతోపాటు ఒక పాస్‌పోర్టుసైజు (బస్ట్), ఒక కార్డుసైజు (ఫుల్) ఫొటో పంపించాలి. 3. ఎన్నిక హైదరాబాద్‌లో జరుగుతుంది. 4. ఎన్నికయినవారికి ఈ క్రింది బాంబేడయింగ్ షోరూమ్స్‌వారు బహుమతులు ఇస్తారు.

- ★ అన్నపూర్ణ, చిక్కడపల్లి, హైదరాబాద్
- ★ శ్రీలక్ష్మి, స్టేషన్‌రోడ్ కొత్తగూడెం
- ★ పూర్ణచంద్ర, వై.వి. స్ట్రీట్, కడప
- ★ కల్యాణ్, ప్రకాశంరోడ్, ఖమ్మం
- ★ కుందన్స్ లక్‌డీకాపూల్, హైదరాబాద్.
- ★ లక్ష్మి, సుభాష్‌రోడ్, అనంతపూర్.
- ★ శారద, గాంధీరోడ్, తిరుపతి.
- ★ బిందియా, జవహర్‌రోడ్, విజామాబాద్.

## పాఠకులూ న్యాయనిర్ణేతలే.


**ఈ పోటీకి మొదటి న్యాయనిర్ణేతలు పాఠకులే.**

అందాల పోటీకి వచ్చిన ఫొటోలలో పోటీకి అర్హమైన కొన్ని ఫొటోలు (వారానికి రెండు) క్రింద ప్రచురిస్తాం. క్రింద ఇచ్చిన కూపన్ బి.లో పాఠకులు ఆ ఇద్దరికీ ఎన్ని మార్కులు ఇవ్వవచ్చునో? అడ్రస్‌తోసహా పూర్తిచేసి పంపించాలి.

## బహుమతులు

అందాల పోటీ విజేతలకు బాంబే డయింగ్-సినిమా పత్రిక తరపున ఆకర్షణీయమయిన బహుమతులు వుంటాయి.

అందాలపోటీ కార్యక్రమం రోజున, 'ప్రత్యక్షంగా చూసి మార్కులు వేసిన న్యాయమూర్తుల మార్కులతో, ఈ మార్కులు సమానంగా వచ్చినా, దగ్గర దగ్గరగావున్నా, ఆ పాఠకులకు 3 మంచి బహుమతులు వుంటాయి.



13. చందు వేంబాబు (హైదరాబాద్)



14. ఎల్. నిర్మలాదేవి (తెనాలి)

ఇక్కడ కత్తిరించండి

సినిమా పత్రిక – బాంబే డయింగ్

అందాల పోటీ

పేరు ____________________

అడ్రసు ____________________

వయసు ________ ఎత్తు ________ బరువు ________

ఇక్కడ కత్తిరించండి

సినిమా పత్రిక – బాంబే డయింగ్

అందాల పోటీ

పాఠకుల మార్కులు

| మార్కులు 100కి |
| --- |
| |
| |

13. చందు వేంబాబు.

14. ఎల్. నిర్మలాదేవి.

పేరు ____________________

అడ్రసు ____________________

ఎడిటర్
పబ్లిషర్
టి. చంద్రశేఖరరెడ్డి

*

డెప్యూటీ ఎడిటర్
సి. కనకాంబరరాజు

*

చీఫ్ రిపోర్టర్
మోహన్‌కుమార్

అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
పి. శేషగిరిరావు

సర్క్యులేషన్ మేనేజర్
ఎ. వి. యల్. నరసింహారావు

ఆంధ్రభూమి
సినిమా పత్రిక
పోస్టు ద్వారా
సంవత్సర చందా రు. 67.00
ఆరు నెలలకు రు. 33.50.

అడ్రసు
36, సరోజినిదేవి రోడ్డు
సికిందరాబాదు 500 003
ఫోన్ : 76346

మద్రాసు ఆఫీసు
46, హబిబుల్లారోడ్డు
టి. నగర్, మద్రాసు 600017

విజయవాడ ఆఫీసు
28_6_2 కాంగ్రెస్ ఆఫీసురోడ్డు
విజయవాడ 520002
ఫోన్ : 63585

ఆంధ్రభూమి
# సినిమా పత్రిక

సంపుటి 1 **24-4-1982** సంచిక 18

## బకాయి పన్నులు

సినిమా తారల ఆదాయపు పన్ను బకాయిల గురించి కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

ఎన్టీ రామారావు ఎమ్‌జీ రామచంద్రన్‌తో సహా ఈ బకాయిలు చెల్లించవలసిన తారల లిస్టులో చాలా మంది వున్నారు.

60 మంది తారలు 18 కోట్లదాకా బకాయి పడినట్టు లెక్కలవల్ల తెలుస్తోంది.

ఈ బకాయిలు ఏటా ప్రకటించేవే. కొత్తగా ఏమీ అనిపించదు. తారలు ఆదాయపు పన్ను బకాయి పడటం పేపర్లకెక్కడం కేసులు పెట్టడం అంతా మామూలే.

సినిమా పరిశ్రమ అన్ని పరిశ్రమల లాంటిది కాదు. చూడ్డానికి లాభసాటిగా కనిపించేదీ, ప్రభుత్వం చిన్నచూపు చూసేదీ సినిమా పరిశ్రమ.

సినిమా పరిశ్రమను పరిశ్రమగా ఎప్పుడూ ప్రభుత్వం గుర్తించ లేదు. గుర్తించే సూచనలు కూడా లేవు. అన్ని పరిశ్రమలలో లాగా ఈ పరిశ్రమలో ఆదాయం నిలకడగా వుండదు. ఈ పరిశ్రమలో పైకి 'బలం'గా కనిపించేదంతా బలంకాదు. 'వాపు'. ఈ వాపు ఏ క్షణాన్నయినా మాయం కావచ్చు. అటువంటప్పుడు ఆదాయపు లెక్కలు ఎలా వేస్తారు? అనేది ఆలోచించతగ్గ విషయం.

సినిమా పరిశ్రమకు బ్యాంకు రుణాలు లభించవు. ఇందులో పనిచేసేవారికి ప్రావిడెంటుఫండు వుండదు. వైద్యసదుపాయం వుండదు. గృహవసతి వుండదు. వినోదపు పన్నువల్ల అయితేనేం, ఆదాయపు పన్ను అయితేనేం, ఇంకా ఇతర ఆదాయాలు ఏవయితేనేం సినిమా పరిశ్రమనుండి ప్రభుత్వానికి ముట్టేవి చాలావున్నాయి. అయినా సినిమా పరిశ్రమకు ఒక పరిశ్రమగా గుర్తింపులేదు. గుర్తింపులేని పరిశ్రమ నుంచి ఇంతింత ఆదాయపు పన్ను బకాయిలా?

నిలకడలేని ఆదాయంగల సినిమా పరిశ్రమలో వ్యక్తులకు ఆదాయంపన్ను విషయంలో ప్రత్యేక విధానం వుండాలని దక్షిణ భారత చలనచిత్ర వర్తకుల సంఘం అధ్యక్షుడు శ్రీ దాసరి నారాయణరావు విజ్ఞప్తిని ప్రభుత్వం ఆలకించాల్సిన అవసరంవుంది.

టి. చంద్రశేఖరరెడ్డి

## ఈవారం విశేషాలు

ముఖచిత్రం : డాక్టర్ సినీయాక్టర్ లో ఛత్రపతి శివాజీ 'కృష్ణ'

సినిమా అందాలు : అక్కినేని, కృష్ణ 'ఊరంతా సంక్రాంతి'

(ఫొటో: సంతోష్‌కుమార్)




* చిత్ర నిర్మాణంలో నా బాధ్యత —దాసరి నారాయణరావు 15

* అభిమానులంతా పెళ్ళాడ్డానికొస్తే? —శ్రీదేవి 18





* ముహూర్తానికి ఫిక్స్‌డ్ రేట్లు లేవు —సినీ పురోహితుడు శాస్త్రి 8

* సినిమా విలన్ నవ్వు గురించి వాస్తు గిరిబాబు 20
* రామలింగడి పాత్రపై మక్కువ —రాజబాబు 22
* ఏడుపులోంచే నవ్వు —జంధ్యాల 39
* నాకు నచ్చని పబ్లిసిటీ —రాఘవేంద్రరావు 6
* హాలీవుడ్ స్పెషల్ ఎ ఫెక్ట్స్ 37
* రాజేష్ రూంలో అమితాబ్? 21
* న్యూస్‌రీల్ 40


## వచ్చేవారం



* హీరో అయిన విలన్ శక్తి కపూర్ (ప్రత్యేక ఇంటర్వ్యూ)


* సినీగ్లామర్ కు సరదాపడి వుద్యోగం మానేశాను —మోహన్



* మారిపోయిన ముఖాలు

# అర్థంలేని స్టేట్‌మెంట్స్ ఇవ్వడం నాకు నచ్చదు

## — రాఘవేంద్రరావు



వాహినీ స్టూడియోలో ఓ ఫ్లోర్ ముందు అయిదుగురు యువకులు ఎంతో సంతోషంగా.....స్టూడియో అంతా వినిపించేలా డైరెక్టర్ రాఘవేంద్రరావు గొప్పతనం గురించి మాట్లాడుకుంటున్నారు. ఆ మాటలు విన్న నేను తప్పకుండా వాళ్ళు ఆంధ్రానుండి వచ్చిన అభిమానులని గ్రహించాను.

వాళ్ళ సంతోషానికి కారణమేమిటో తెలుసుకోవాలనిపించి-

"ఏమిటి యింత ఆనందంగా ఉన్నారు?" అని అడిగాను

"ఏమీ లేదుసార్ వీళ్ళ అభిమాన హీరో చిత్రానికి రాఘవేంద్రరావుగారు దర్శకత్వం వహించడానికి అంగీకరించినట్లుగా తెలిసింది-అదీ సంతోషం" అని ఆ అయిదుగురు యువకుల్లో ఒకరు యింకొకళ్ళ చూపిస్తూ అన్నారు.

"అయితే మీరంతా ఓ హీరో అభిమానులు కాదా?" అని ఆశ్చర్యపడుతూ అడిగాను

"కాదు సార్" అంటూ ఆ అయిదుగురూ తమతమ అభిమాన హీరోల పేర్లు చెప్పారు.

మరి మీరందరూ కలిసి మద్రాస్ ఎందుకు వచ్చారు? అని అడగాలనుకున్నాను.

యింతలో వాళ్ళే చెప్పారు "మా అభిమాన హీరోలు వేరయినా -మేమంతా అభిమానించేది రాఘవేంద్రరావు గారినే. ఆయన డైరెక్షన్‌లో వచ్చే సినిమాలలో మా హీరోలు ఎంతో గ్లామర్‌గా కనిపిస్తారు. ఎంతెంతో హుషారుగా స్టెప్స్ వేస్తారు. మిగతా చిత్రాలకూ....ఆయన దర్శకత్వం వహించే చిత్రాలకు చాలా తేడా కనిపిస్తుంటుంది. అందుకే మేమంతా రాఘవేంద్రరావు దర్శకత్వంలో తయారయ్యే చిత్రాల కోసం ఎంతో ఉత్సాహంతో ఎదురుచూస్తుంటాం.ఆయన తీసే చిత్రాల జయాపజయాలతో మాకు సంబంధంలేదు. సినిమా సూపర్‌హిట్ అయినా, ఫెయిల్ అయినా.. మాకు కావలసినంత ఆనందం.. ఆయన తీసే అన్నీ సినిమాల్లోనూ లభిస్తుంది. అందుకే మేమంతా రాఘవేంద్రరావుగారిని అభిమానిస్తాం....అని ఎంతో ఆనందంగా చెప్పుకుంటూ పోతున్నారు. రాఘవేంద్రరావును గురించి మాట్లాడుతున్నపుడు వాళ్ళ ముఖాల్లో కనిపిస్తున్న ఆనందం అంతా యింతా అని చెప్పలేము.

అయితే రాఘవేంద్రరావుగారు అన్నీ హిట్లే తీసారా? అని అడిగాను. "రాఘవేంద్రరావు గారు తీసిన సూపర్‌హిట్‌లు మీకు తెలియవా? కొత్తగా రాఘవేంద్రరావుగారి గొప్పతనాన్ని మేము చెప్పదలుచుకోలేము" అన్నారు.

అయినా రాఘవేంద్రరావు గురించి, ఆయన తీసిన చిత్రాలు సాధించిన విజయాల గురించి ప్రజలకు తెలుసుకనుక. అవన్నీ యిక్కడ వ్రాయవలసిన అవసరం లేదు.

ఫ్లోర్‌లోనుంచి రామగోపాలరావు బయటకు రావడంతో లోపల షాట్ పూర్తయిందని తెలుసుకొని, అభిమానుల దగ్గర్నుంచి సెట్‌లోకి వెళ్ళాను.

రాఘవేంద్రరావుగారు సీరియస్‌గా తీయవలసిన సన్నివేశాన్ని చదువుతున్నారు.

నేను విష్ చేసాను. సమాధానంగా ఆయనకూడా చిరునవ్వు నవ్వి.. "కూర్చోండి" అని చెప్పి మళ్ళీ సన్నివేశం చదుపుకోడం ప్రారంభించారు. సన్నివేశం అంతా చదువుకుని కెమెరామెన్‌కు ఆ సన్నివేశం ఎలా తీయాలనుకుంటున్నారో వివరించారు. కెమెరామేన్ లైటింగ్ ఎరేంజ్‌మెంట్స్ చేస్తుంటే.. అప్పటికి తీరిగ్గా "ఏమిటి యిలా వచ్చారు" అని అడిగారు.

"ఏవైనా విశేషాలు చెపుతారని వచ్చాను" అన్నాను.

"నా దగ్గర ఏముంటాయండీ విశేషాలు- నాకంటే గొప్పవాళ్ళు పెద్దవాళ్ళు చాలామంది వున్నారు. వాళ్ళనడిగితే మీకు కావలసిన విశేషాలు చెప్తారు నేనేం చెపుతాను" అన్నారు.

ఎంత గొప్ప హిట్‌లు తీసినా- ఓ సామాన్యమైన వ్యక్తిగా నే కనిపించడానికి రాఘవేంద్రరావు ప్రయత్నిస్తుంటారు.... తనను తానే ఓ గొప్ప వ్యక్తిగా ఊహించుకోవడం... పబ్లిసిటీకోసం.... అర్థంలేని స్టేట్‌మెంట్స్ యివ్వడం... రాఘవేంద్రరావుకు నచ్చని విషయాలు...

తనూ... తన చిత్రాలు తప్ప మిగతా అన్ని విషయాల్లోనూ జోక్యం కలుగచేసుకోరు. అందుకే పరిశ్రమలో ఆయనంటే ఎంతో గౌరవం మర్యాద ఉన్నాయి. దర్శకుడిగా మారిన రోజునుంచి నేటివరకు ఆయన అంతస్తును అలాగే కాపాడుకుంటూ వస్తున్నాడు. రోజురోజుకీ మరింత ఉన్నతస్థాయికి ఎదుగుతున్నారు. డిమాండ్ ఉంది కదా అని.... అడిగిన వాళ్ళందరికీ దర్శకత్వం వహించడానికి అంగీకరించే మనస్తత్వంకూడా రాఘవేంద్రరావుకు లేదు తక్కువ చిత్రాలు తీసి ఎక్కువ హిట్‌లు చూపించాలన్న తపన రాఘవేంద్రరావులో కనిపిస్తుంది. అయినా ఏ సినిమా ఎంతహిట్ అయినా... ప్రజలు పరిశ్రమ "అదంతా

రాఘవేంద్రరావు ప్రతిభ" అని ప్రశంసించినా తాను మాత్రం "అదంతా ప్రేక్షకుల ఆదరణ నా గొప్పతనం ఏమీలేదు" అని తప్పించుకుంటూ ఉంటారు.

రాఘవేంద్రరావు రాబోవు చిత్రాలు తెలుసుకోవాలని మీరంతా ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్నారని తెలుసు. అందుకే ఆ వివరాలు యిక్కడ పొందు పరుస్తున్నాం.

విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ పతాకంపై టి. త్రివిక్రమరావు నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ పూర్తి కావచ్చింది. ఎన్ టి.ఆర్. ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో శ్రీదేవి, జయంతి, శారద నాయికలుగా నటిస్తున్నారు. ఏప్రిల్ మాసాంతానికి ఈ చిత్రం

పతాకంపై టి. త్రివిక్రమరావు నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ పూర్తి కావచ్చింది. ఎన్ టి.ఆర్. ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో శ్రీదేవి, జయంతి,



'కొండవీటి సింహం' శతదినోత్సవ వేడుకలో

# తక్కువ చిత్రాల్లో ఎక్కువ చిత్రాలు హిట్ కావాలి

శారద నాయికలుగా నటిస్తున్నారు. ఏప్రిల్ మాసాంతానికి ఈ చిత్రం విడుదలవుతుంది.

జితేంద్ర, హేమమాలిని, రతి ప్రధాన పాత్రధారులుగా రోజా పిక్చర్స్ పతాకంపై అర్జునరాజు, ఎ. ఎస్. ఆర్. ఆంజనేయులు నిర్మిస్తున్న "కొండవీటిసింహం" హిందీ వెర్షన్ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది.

శోభన్‌బాబు, శ్రీదేవి, జయప్రద ముఖ్యపాత్రలు పోషిస్తున్న సురేష్ ప్రొడక్షన్స్‌వారి తాజా చిత్రం మార్చి 21న ప్రారంభం అయింది.

కృష్ణంరాజు, శ్రీదేవి, రాధికలతో పాటు మరొక ప్రముఖ కథానాయక నటించే యువచిత్ర వారి కొత్త చిత్రం ఈ నెలలో ప్రారంభమవుతుంది.

వైజయంతీ కంబైన్స్ పతాకంపై యువ నిర్మాత అశ్వనీదత్ కృష్ణ శ్రీదేవి, కృష్ణంరాజు, జయప్రదలతో నిర్మించే భారీ వర్ణ చిత్రం జూలైలో ప్రారంభ మవుతుంది

కృష్ణ ఎంటర్‌ప్రైజెస్‌పతాకంపై జి. ఆదిశేషగిరిరావు కృష్ణ, శోభన్ బాబు, శ్రీదేవి ప్రధాన పాత్ర ధారులుగా నిర్మించే మరో భారీ వర్ణ చిత్రం త్వరలో ప్రారంభ మవుతుంది.

పద్మాలయా ఫిలింస్‌పతాకంపై జి. ఆదిశేషగిరిరావు నిర్మించే హిందీ చిత్రం, ఎన్టీఆర్, శ్రీదేవి నాయకానాయికలుగా దేవీ ఫిలిం ప్రొడక్షన్స్ బేనర్‌పై దేవీ వర ప్రసాద్ నిర్మించే చిత్రం ఈ రెండు చిత్రాలూ ఈ సంవత్సరం లోనే ప్రారంభమవుతాయి.

ఇవికాక మరో నాలుగు కొత్త చిత్రాలు వున్నాయి. కానీ ఆ చిత్రాలను యింకా రాఘవేంద్ర రావు గారు అంగీకరించ లేదు. త్వరలో ఆయన అంగీకరించే మరికొన్ని కొత్త చిత్రాల వివరాలు తెలియపరుస్తారు. దర్శకుడిగా ప్రేక్షకుల్లో ఓ ప్రత్యేకమయిన ఇమేజ్‌ను సంపాదించుకున్న రాఘవేంద్రరావు మరిన్ని సూపర్ హిట్స్ తీసి మరింత ఆనందాన్ని అందిస్తారని ఆశిద్దాం.

—విజయ్

* * *

## కనుక్కోండి చూద్దాం - 6 ఫలితం

కనుక్కోండి చూద్దాం-6 కి అసంఖ్యాకంగా పాఠకులు జవాబు రాసినప్పటికీ వాటిలో ఉత్తమంగా వున్న మూడింటిని యీ క్రింద ప్రచురిస్తున్నాము.

1. జయప్రద :- అత్తయ్య జ్వరంతో వున్నా, ఒక్క రోజులో వస్తానని రావడం ?

శోభన్‌బాబు :- ఏంచెప్పమజయా! ఔట్‌డోర్ షూటింగ్ జరుగుతుంటే షూటింగ్ లైసెన్సు లేదంటూ పోలీసాళ్ళు వచ్చి మమ్మల్నందర్నీ మూడ్రోజులు స్టేషన్లోవుంచి ఈ రోజే విడుదల చేశారు.

—ఆర్. నాగరాజు
(దేవరకొండ)

2. శోభన్ బాబు :- అమ్మా! అమ్మా! నేను వచ్చానమ్మా! ఒక్కసారి కళ్ళు తెరవమ్మా!

జయప్రద :- బావా! ముందా తెలుగు సినిమాడైలాగులు కట్టిపెట్టి వెంటనేవెళ్ళి డాక్టర్ని పిల్చుకురా.


—ఆవుటి రాజశేఖర్
(నారాయణ పేట)

3. శోభన్‌బాబు:- మన పండంటి జీవితాన్ని ముక్కలు ముక్కలుగా చేసిన కిరాతకుడెవరో చెప్పమ్మా!

—వి. వి. రమణ
(నిజామాబాద్)

# ముహూర్తం కంపల్సరీ కాదు కేవలం నమ్మకమే

— సినీపురోహితుడు శాస్త్రి



హిందువులకు భగవద్గీత, క్రైస్తవులకు బైబిల్, మహమ్మదీయులకు ఖురాన్ ఎంత ముఖ్యమో, మన తెలుగు సినీ పరిశ్రమకు పురోహితుడు అంత ముఖ్యం. ఎందుకంటే పురోహితుడు సుముహూర్తం పెడితే గాని షూటింగ్‌లు, సాంగ్ రికార్డింగులు జరగవు.

ఎట్టివాడు, ఆరడుగుల పొడవు వాడు!

వేదశాస్త్రాది విద్యల నెరిగిన వాడు!!

త్రిసంధ్యల్ని ఉపాశించే నిష్ఠ గలిగినవాడు!!

ఇంచుక పిలకతో, సమంచిత ప్రభలతో వెలుగొందువాడు!.

సినీ రంగానికి ఏకైక వశిష్ఠుడి గృహం ఏది??

అని టి. నగర్ పాండీ బజార్‌లో ఏ సినిమా వీరుడ్ని అడిగినా? ఏ వ్యాపార శూరుడ్ని అడిగినా, యిట్టే చూపిస్తారు ఆయన యింటిని.

"నమస్కారం శాస్త్రిగారూ! అన్నాను క్షణకాలం ఆయన శరీరదారుఢ్యానికి ఆశ్చర్యపోతూ."

"రండి.. కూర్చుండుటకు మా యింట కుర్చీలు గలవు కూర్చోండి"


"మీరీ సినిమా రంగానికెలా వచ్చారో కాస్త చెబుదురూ?"

ప్రముఖులు, తెలుగు చలన చిత్ర పితామహులుగా పరిగణించబడ్డ కీ॥ శే॥ బి.ఎన్. రెడ్డి, కె.వి. రెడ్డి, హెచ్.ఎం.రెడ్డి చిత్రపు నారాయణమూర్తి, గూడవల్లి రాంబ్రహ్మం, శ్రీ నాగిరెడ్డి వీరందరితోనూ నాకు చిన్నప్పటి నుండీ పరిచయం వున్నది. వీళ్ళ యిళ్ళల్లో జరిగే సమస్త శుభ కార్యాలకు, నేనే ముహూర్తాలు నిర్ణయించి, ఆయా కార్యాల్ని ముందుండి జరిపించేవాడివి. కాలక్రమేణా వీరంతా సినిమాలు నిర్మించడానికి పూనుకున్నప్పుడు, నాపై గౌరవంతో, నా చేతనే షూటింగ్ ముహూర్తాలు పెట్టించేవారు. అలా ఆ తర్వాత అందరూ నా దగ్గరకే వచ్చేవారు"

అందరు నిర్మాతలు నా దగ్గరకే వస్తున్నారంటే, అది వాళ్ళకు నాపై వున్న ప్రేమాభిమానాలు తప్ప మరొకటి కాదు. ఈ ప్రాంతంలో చాలామంచి పురోహితులు వున్నారు. వాళ్ళు ముహూర్తాలు మాత్రం నిర్ణయించ గలరు గానీ, తతిమ్మా విషయాల్లో అంత ఘటికులు కారు!!

"తతిమ్మా విషయాలంటే ఏమిటో వినాలని వుందండి"

"ఒక చిత్రంలో హైందవ సాంప్రదాయంతో కూడిన ముఖ్యమైన ఘట్టం ఉదాహరణకు బారసాల, దత్తత స్వీకారం, వివాహ కార్యం, సత్యనారాయణ వ్రతం, లేక పౌరాణికాల్లో అశ్వమేధ యాగం, క్రతువులు, హోమాలు మొదలగునవి చూపించవలసి వస్తే, దర్శకులు ముందు నాతో సంప్రదించి, ఆయా విధుల్ని శాస్త్రోక్తంగా నెరవేర్చే విధానాల్ని తెలుసుకుని, తమ సందేహాల్ని నివృత్తిచేసుకుని, తర్వాత





తీస్తారు. అశాస్త్రీయంగా తీస్తే విమర్శక శిఖామణులు వూరుకోరు గదా !! మరి నేను దర్శకులకు అర్థమయ్యేటటు చెప్పాలంటే, ముందు ఆయా విషయాల్లో నేను నిష్ణాతుడనై వుండాలి గదా !!

"ఈ ప్రాంతంలో వున్న వాళ్ళు మీ అంత నిష్ణాతులు కారన్నమాట!"

"వాళ్ళలో అంత 'క్వాలిటీ' కనిపించలేదు నాకు" అన్నారు ఇంగ్లీషులో.

"నేను అందరికీ సుముహూర్తాలే నిర్ణయిస్తాను. చిత్రం అపజయం పొందితే అది ఆ నిర్మాత దురదృష్టం. తాను పూర్వం చేసిన పాపంవల్లనే యిలా చిత్రం బెడిసికొట్టిందని, ఆత్మపరిశీలన చేసుకుని, భవిష్యత్తులో మంచిగా వుంటానని భగవంతుణ్ణి ప్రార్థించాలి."

"అయితే చిత్రం జయాపజయాలు నిర్మాత అదృష్టంబట్టి వుంటుంది. అలాంటప్పుడు యిక, ముహూర్తాల ప్రసక్తి అనవసరం కదండీ?"

"అనవసరమే! కానీ, ఒక కార్యాన్ని తలపెట్టినపుడు మంచి జరగాలని ఆశిస్తాడు నిర్మాత. సుముహూర్తంలో ఆ కార్యాన్ని, తలపెడితే సవ్యంగా జరిగి, చక్కటి ఫలితాన్ని యిస్తుందనే నమ్మకం మీదుంటాడు నిర్మాత. ఆ నమ్మకం అతనికి తృప్తినిచ్చి ముందుకు నడిపిస్తుంది. కాబట్టి ఆ "నమ్మకమే ముహూర్తం" అనుకో!!

"మీ కెంతమంది శిష్యులు వున్నారు?"

"దాదాపు యాభైమంది!"

"ఒక ముహూర్తాన్ని పెట్టి దానికి ఎంత పారితోషికం అడుగుతారు?"

"ఇవేవీ ఫిక్సెడ్ రేట్లుకావు బాబూ! కొంతమంది నూటపదహార్లు యిస్తే, మరికొంతమంది అర్ధనూటపదహార్లు యిస్తారు అంతేకాకుండా, మా యింట్లో ఏదైనా విశేషం జరిగితే వాపైనున్న అభిమానంతో నిర్మాతలు సహాయపడతారు"

"క్రిష్టియన్స్, ముస్లిమ్ నిర్మాతలుకూడా మీ దగ్గరకొచ్చి ముహూర్తాలు పెట్టించుకుంటారా?"

"అవును. నేను పెట్టే ముహూర్తాలవల్ల వాళ్ళకదో విధమైన తృప్తి లభిస్తుంది. ఆ విషయమే వాళ్ళు నాతో అంటారు!!"

మూడు మతాలవారికీ ముఖ్యుడైన శ్రీ తాండ్ర సుబ్రహ్మణ్య శాస్త్రిగారి స్వస్థలం ఏలూరు. కాంచీ మండలంలో గురుకుల విద్యాభ్యాసం చేసారు. గురువులు శ్రీ వేంకట్రామన్ ఘనాపాఠి గారు, శ్రీ చిట్టి సుబ్రహ్మణ్యం గారివద్ద వేద శాస్త్రాది విద్యల్ని క్షుణ్ణంగా నేర్చుకున్నారు.

ప్రముఖ రాజకీయవేత్తలు కీ॥ శే॥ సర్వేపల్లి రాధాకృష్ణ, వి.వి. గిరి, రాజాజీ, శ్రీ సంజీవరెడ్డి గారు—వీళ్ళందరూ నా క్లయింట్స్ అని గర్వంగా చెప్పుకుంటారు వీరు.

బయట వ్యవహారాలకన్నా సినిమాద్వారా వచ్చే ఆదాయమే అధికమంటూ, తాను నాటి హరిశ్చంద్ర చిత్రంనుండి నేటి సీతాకళ్యాణం వరకూ దాదాపు మూడువందల చిత్రాల్లో పూజారిగా నటించానని చెప్పారు.

ఈయన ముహూర్తాలు పెట్టిన చిత్రాలన్నీ చూస్తారా? అని అడిగినప్పుడు—

"ప్రివ్యూ షో వేసినపుడు, నిర్మాత నాకు ఇన్విటేషన్ పంపితే తప్పక వెళ్ళి చూస్తాను"

## మూడు మతాలకీ ముహూర్తాలు నిర్ణయిస్తాను

"యాభై సంవత్సరాలుగా సినీరంగంతో పరిచయం వున్నవారు మీరు. నాటికీ, నేటికీ తేడా ఏమైనా కనిపించిందా?"

"అబ్బో! పూర్వ కాలంలో చిత్రాలు ఎంతో బాగుండేవి. శ్రవణపేయమయిన సంగీతం వినగానే ఆహ్లాదం కలిగించే సాహిత్యం, చూడగానే హృదయానికి హత్తుకుపోయే నటన, అనిర్వచనీయమైన ఆ అనుభూతిని మాటల్లో చెప్పలేను. అవన్నీ అద్భుత కళాఖండాలు. ఇప్పటి సినిమాల్లో సంగీతం సంకరం అయింది. సాహిత్యం పేరిట అర్థరహితమయిన మాటలు, ద్వంద్వార్థాలతో కూడిన పాటలు, వాటికి గెంతులేసే అసహజమైన నటనను చూస్తుంటే నాకెంతో బాధనిపిస్తుంది. ఇదొక చక్రం. తిరుగుతూనే వుంటుంది. ప్రేక్షకులకు వేరున్న అభిప్రాయం రేపు మారుతుంది. ఇప్పుడు తీసే చిత్రాల వైఖరి మారి, మళ్ళీ పాత వైఖరిలో చిత్రాలు తీసే తరుణం తప్పక వస్తుంది. ఆ మార్పు రావాలనే నా ఆశ. వస్తుంది కూడాను" అన్నారు దృఢ విశ్వాసంతో.

ఆయన ఆశ అచిరకాలంలోనే నెరవేరుతుందని ఆశిద్దాం!

—ఎల్యూ నారాయణ్రావ్

* * *

# సినిమా పజిల్-6 ఫలితం

పజిల్—6 లో ఇచ్చిన మొదటి డైలాగు సంధ్యచిత్రంలో శ్రీధర్ అన్నది. అయితే పొరపాట్లో శ్రీధర్ పేరు ప్రచురించడం జరగలేదు. కాబట్టి పాఠకులు రాసిన సమాధానాల్లో నాలుగు కరక్టయినా ఆల్ కరెక్ట్‌గా భావించి విజేతల్ని నిర్ణయించడం జరిగింది.

1.
2. కలియుగరాముడు - ఎన్టీ ఆర్
3. ఏది ధర్మం-ఏది న్యాయంజానకి
4 కళ్యాణి-నిర్మల 5. రాగదీపం అక్కినేని.

సినిమా పజిల్

1. యం. శ్రీనివాస్ (హైదరాబాద్) 2. బి. వేణుగోపాలస్వామి (కరీంనగర్) 3 సి. హెచ్. వర్మ (హైదరాబాదు) 4. వి. వి. రమణ (నిజామాబాద్) 5. దేవానంద్ (బళ్ళారి) 6 బి. సుదర్శనరావు (కర్నూలు) 7. వై. శ్రీనివాసరావు(హైదరాబాద్) 8. ఆర్. ఉదయశ్రీ (కర్నూలు) 9. యస్. దాదాబాష (నిజామాబాద్) 10. యస్. విజయకుమార్ (నెల్లూరు) 11. టి. అశోక్ కుమార్ (మామిడిపల్లి) 12. కె. అంజనీకుమార్ (కాకినాడ) 13. ఆర్. అరుణాదేవి (హైదరాబాద్) 14. యస్. ఎ. కుమార్ (హైదరాబాద్) 15. యస్. శ్రీను (విజయవాడ) 16 బి. రఘురాములు (ఖమ్మం) 17. బి. రాజేంద్రప్రసాద్ (కర్నూలు) 18. ఎం. జనార్ధనరెడి (నెల్లూరు) 19 జె. రాజ్‌కుమార్ (గుంటూరు) 20కె. శాంతి (రాజమండ్రి) 21. రాధారాణి (అనకాపల్లి) 22. డి. శ్రీనివాసరావు (రాజమండ్రి) 23. ఎం. లక్ష్మీనారాయణ (చీరాల) 24. జి. మధుసూదన్ (కరీంనగర్) 25. ఆర్. అంజయ్య (హైదరాబాద్) 26. కె. యస్. అయ్యప్ప (టి.వి. రామ్) 27. యం. జగన్నాధరావు (కరీంనగర్) 28. పి. ఆదినారాయణరావు (సికింద్రాబాద్) 29 యన్. లక్ష్మీదేవి (హైదరాబాద్) 30 వి. బ్రహ్మం (కొత్తగూడెం) 31. యస్. సత్యవాణి (సికిందరాబాద్) 32 కె. యస్. ఆర్ కృష్ణారావు (గొబ్బూరు) 33 జి. కాంతిరాజ్ (హనుమకొండ) 34. కె. కృష్ణచంద్ (వరంగల్) 35. పి సుబ్రహ్మణ్యం (హైదరాబాద్) 37 సి. కల్పన (సికిందరాబాద్) 31. పి. బసవరాజ్ (హైదరాబాద్) 38 టి. వెంకటేశం (నిజామాబాద్) 39. పి. బాల్‌రెడ్డి (కరీంనగర్) 40. టి. సీతామహేష్ (కర్నూలు) 41. కె. పద్మ (రేపల్లె) 42. పి పద్మారాణి (విజయవాడ) 43 ఆర్. నరసింహామూర్తి (రాజమండ్రి) 44 యస్. రాము (ఏలూరు) 45. వై. వి. స్వామి (నర్సాపూర్) 46. డి. రాంబాబు (కొత్తగూడెం) 47. సలీమ్ సర్కార్ (హైదరాబాద్) 48. వి. వసంతకుమార్ (ఖమ్మం) 49 కె. ఆనంద కిశోర్ (పైడిపల్లి) 50. టి. రాములు (హైదరాబాద్) 51. విజయలక్ష్మి (నల్లగొండ) 52. కె రేణుకాదేవి (సికిందరాబాద్) 53. యం. యస్. రాజ్‌కుమార్ (నంద్యాల) 54. పి. గులాం హుసేన్ (కర్నూల్) 55. యస్. భానుప్రకాష్ రెడ్డి (హైదరాబాద్) 56. యన్. రజని (కోట్‌గిర్) 57. ఆర్. గురుప్రసాద్ (ఆదోని) 58. వై శారద (గుంటూరు) 59. పి. జి. మణి (హైదరాబాద్) 60. కె. ఆర్. ప్రసాద్ (వాల్తేరు) 61. జి. విజయప్రకాష్ (హైదరాబాద్) 62. వి. మోహన్ (కర్నూలు) 63. కె. హిమబిందు (కర్నూలు) 64. వి. విశ్వనాథం (వరంగల్) 65. జి. యం లక్ష్మీ నర్సింగరావు (సికిందరాబాద్) ✽




## లక్కీ నంబర్

## నాకిష్టమైన అంకె తొమ్మిది - రాధిక

నవగ్రహాలు తొమ్మిది. నవరత్నాలు తొమ్మిది. భోజుడి ఆస్థాన కవులు తొమ్మిది మంది. తొమ్మిది నెలలు కడుపులో కలలు కంటాడు పాపాయి. చూసారా తొమ్మిదికి ఎంత విశిష్టమైన స్థానం ఉందో! అందుకే తొమ్మిది అంకె అంటే నాకెంతో యిష్టం. నేను ఏ పని చేసినా తొమ్మిదవ తేదీన ప్రారంభించటానికి యిష్టపడుతుంటాను. నా కారు నెంబరుకూడా 1971... అది కూడితే వచ్చే సంఖ్య తొమ్మిదే! ఈ నెంబర్ కల కారు కొన్నప్పట్నించి నాకు మరింత అదృష్టం కలవచ్చింది. కాబట్టి తొమ్మిది నా లక్కీ నెంబర్‌గా భావిస్తాను.

విజయ్ ✽



కృష్ణ 'నివురుగప్పిననిప్పు'


కృష్ణంరాజు 'జగ్గు'



సరిత 'కోకిలమ్మ'

# ఫ్లాష్ బాక్ — సరిత

## 11

ఫిలింఫేర్ అవార్డ్ ఫంక్షన్‌లో ఎవరు ఎవరికి అవార్డ్సుని యిస్తారని మాలో మేము ఊహాగానాలు చేస్తూ కూర్చుని వున్నాం. అవార్డు యిచ్చేముందు ఎవరిస్తారన్నది అనౌన్స్ చేస్తారు కదా! నేను అమితాబ్ బచ్చన్ అభిమానిని. ఆయనే నాకు అవార్డు యిస్తారని అన్నాను నేను. కాదు. అమితాబ్ బచ్చన్ తనకే అవార్డును యిస్తారని అన్నారు ప్రతాప్‌పోతన్ నాతో. ఆఖరికి అమితాబ్ బచ్చన్ శ్రీవిద్యకు అవార్డును బహూకరించారు. అది పూర్తవగానే మళ్ళీ సస్పెన్స్ మొదలైంది. నాకు కమలహాసన్ అవార్డుయిస్తే బావుంటుందని అనుకున్నాను. నిజమండీ! నిజంగా అలానే ఊహించాను. సరిగ్గా నా ఊహ ప్రకారమే మమ్మల్ని యిద్దరిని స్టేజ్ మీదకు పిలిచారు.

అయ్యో! అప్పుడు నా ముఖాన్ని చూడాలి. టి. వి. లో నా ముఖాన్ని చూసినవాళ్ళందరూ, 'ఏమిటి పళ్ళన్నీ పెళ్ళబెట్టేవ్?' అని అడిగారు. ఆ సమయంలో నేనెంత హేపీగా ఫీలయ్యానో నాకే తెలియదు "ఆ పిల్లకేమిటి అంత ఆనందం" అని అడిగిందట వాణీ కమలహాసన్.

నేనేం చెయ్యనండి. ఫంక్షన్‌లో నటించడం నాకు చేతకాదు. సీరియస్‌గా వున్నట్టు ఎలా పోజు పెట్టడం? మనసులో పొంగి పొరలుతున్న ఆనందాన్ని ఆపడం నాకు తెలియదు. అలాగే నాకేదైనా నచ్చలేదంటే, వెంటనే బయటికి అనేస్తూంటాను.

అమితాబ్‌ని మీట్ చెయ్యలేదు. మాట్లాడలేదు. నా వెనక సీట్లోనే కూర్చుని వున్నారాయన. సినిమాలో కనిపించేటట్టు ఫుల్ సూట్‌లో లేరాయన. తెల్లటి చుడీదార్ బట్టల్లో హుందాగావున్నారు.

సాధారణంగా నేనేదైనా ఫంక్షన్‌కి వెళ్ళేటపుడు వెంట ఆటోగ్రాఫ్ పుస్తకాన్ని తీసుకు వెళ్తాను. నాతో నటించిన హీరోలందరి దగ్గిరా ఆటోగ్రాఫ్‌లు తీసుకోవటం అలవాటు నాకు. ఆరోజు మాత్రం ఆటోగ్రాఫ్ పుస్తకం తీసుకురావడం మరిచిపోయాను. అసలా ఫంక్షన్‌కి వెళ్ళడమే చాలా హడావిడిగా వెళ్ళాను.

బెంగుళూరునుండి ఫ్లయిట్‌లో మద్రాసుకువచ్చి, యింటికివెళ్ళి డ్రెస్ మార్చుకుని, ఆదరాబాదరాగా ఫంక్షన్‌కి పరిగెత్తడంతో ఆటోగ్రాఫ్ ఊసే మర్చిపోయాను. కాస్త ఆలస్యం చేసివుంటే అవార్డు ఫంక్షన్ ముగిసివుండేది.

నేను నటించడానికి ఒప్పుకుని, తీరా కాల్‌షీట్స్ కుదరక రెండు మూడు పిక్చర్స్ వదులుకున్నాను. హఠాత్తుగా ఓ రోజు ఆ సినిమాని చూస్తాను. ఎందుకో నాకు తెలియదు. ఆ చిత్రం సరిగ్గా ఆడదు. సబ్జెక్టు సరైనది వుండదు. కథ బావున్నా ట్రీట్‌మెంట్ బావుండదు. ఫర్వాలేదు. ఈ చిత్రంలో నేను నటించక పోవడమే మంచిదనిపిస్తుంది నాకు.

ఒక్కొక్కసారి ఏమవుతుందో తెలుసా? పెద్ద ప్రొడ్యూసర్స్ నన్ను బుక్ చేస్తారు. కాల్‌షీట్స్ అవీ నిర్ణయిస్తారు. తర్వాత చూస్తే, మనకి చెప్పకుండానే మరొకళ్ళతో షూటింగ్ చేస్తారు. ఇదేమిటి? యిలా చేశారని ఎలా అడుగుతాం! ఈమధ్యకూడా అలానే జరిగింది. ఆయనా పెద్ద ప్రొడ్యూసరేకాబట్టి, ఏమీ అనలేకపోయాను. మనసులోనే తిట్టుకున్నాను. నేనూ మనిషినే కదా! నేనేమన్నా బుద్ధుడినా? గాంధీనా? కోపం రాకుండా వుండడానికి?

అలా 'మిస్' చేసిన చిత్రాల్లో నాది కాలేజీ స్టూడెంట్ పాత్ర అయితే చాలా బాధపడేదాన్ని. ఎందుకంటే కాలేజీ స్టూడెంట్ పాత్రల్లో నటించడమంటే నాకు చాలా యిష్టం. స్కూల్లో చదువుతున్నప్పుడు కాలేజీలో చదవాలని ఉబలాటం పడేదాన్ని. బాగా చదవాలి, కాలేజీలో చేరాలి అనే అభిప్రాయంతో కష్టపడి చదివేదాన్ని చివరికి కాలేజీలో చేరలేకపోయాను. అందుకే ఆ పాత్రంటే అంతయిష్టం చిత్రంలో కాలేజీ అమ్మాయిలా నటించడంలో ఎంతో ప్లెజర్‌వుంది. 'గుప్పెడు మనసు' చిత్రంలో స్కూలు యూనిఫారంలో నటించాను నిజానికి ఆ యూనిఫాం నాదే. ఒకటిన్నర సంవత్సరం తర్వాత నా స్కూలు యూనిఫాం. అలా ఉపయోగపడింది.

ఎవరు నటించినా, ఎంతచిన్న ఆర్టిస్టు నటించినా, వాళ్ళు చక్కగా నటించారంటే నాకెంతో సంతోషం వేస్తుంది.

సీమ కూడా నాలాంటి తరహా మనిషి. ఎవరన్నా బాగా నటిస్తే ఒకటే పొగిడేస్తుంది. 1980వ సంవత్సరంలో సీమకు డైరక్టర్ ఐ. వి. శశికి వివాహం జరిగింది.

సీమ గొప్ప నటి. అంతకన్నా చాలా గొప్ప స్త్రీ. నటిగా సీమ అంటే నాకు యిష్టం. అంతకన్నా సీమ సీమగానే నాకు మరీ యిష్టం.

# నా వెనక సీట్లో కూర్చున్న అమితాబ్‌తో మాట్లాడలేక పోయాను

'కోలికోడి కూసింది' చిత్రంలో మేమిద్దరం కలిసి నటించాం. ఆ చిత్రం ఎందుకు 'క్లిక్' కాలేదో నా కర్థంకాలేదు. బ్యూటిఫుల్ పర్ఫామెన్స్ యిచ్చింది సీమ.

చిత్రం చివరిలో ఒక సన్నివేశం. మాధవి తను శరత్‌బాబును ప్రేమించినట్టు సీమకు చెబుతుంది. అదే సమయంలో సీమ కూడా తనుశరత్‌బాబును ప్రేమించి పట్టు మాధవికి చెప్పడానికి వస్తుంది. ఆ సన్నివేశంలో ఎంత అద్భుతంగా నటించిందో సీమ. ఆ షాట్‌కోసమే రెండుసార్లు చూశాను సినిమాని. సూపర్బ్ షాకింగ్.


తప్పుచేస్తే. తప్పు చేశానని వెంటనే ఒప్పుకుంటుంది సీమ. సీమతో నేను నటించిన మొదటి చిత్రం అదే. ఏదన్నా ఒక సీన్‌లో నేను బాగానటిస్తే. వెంటనే నన్ను గట్టిగా కౌగలించుకుని, ముద్దు పెట్టుకునేది సీమ అలాంటి వ్యక్తులు ఈ ఇండస్ట్రీలో అరుదుగా కనిపిస్తారు.

సీమ భర్త ఐ.వి. శశిని రెండు మూడుసార్లు మీటయ్యాను. ఇంటలిజెంట్ సామర్థ్యుడు. గొప్ప దర్శకుడు. ఆయన దర్శకత్వంలో మళయాళం పిక్చర్ "అంగడి" గొప్పగా హిట్ అయింది. ఆ చిత్రంలో సీమ ఒక డిస్కో డాన్స్ ఆడుతుంది. రోజంతా ఆ డాన్స్‌నే చూడాలనిపిస్తుంది.

అంత ఈజీగా, ఫాస్ట్ మూవ్‌మెంట్స్‌తో నాట్యం చేసింది సీమ ఆ చిత్రంలో సీమ మోటార్ సైకిల్‌ని అమిత వేగంతో నడిపింది. సౌత్‌లో అంత స్పీడుగా మోటార్ బైక్‌ని నడపడం ఒక్క సీమవల్లే సాధ్యమవుతుందేమో!

మళ్లీ కలుస్తాను

* * *



శ్రీదేవి, ఎన్.టి.ఆర్. 'జస్టిస్ చౌదరి'

## విదేశీ చిత్రం



### గతజన్మ కనుక్కున్న నటుడు

84 కౌబాయ్ చిత్రాల్లో నటించిన హాలీవుడ్ నటుడు గ్లెన్ ఫోర్డ్‌కి పునర్జన్మలమీద, దెయ్యాల మీద, సైకిక్ శక్తులమీద నమ్మకం వుంది. లాస్ ఏంజిల్స్‌లోని డాక్టర్ మోర్రైస్ బెన్‌జమిన్ అనే హిప్నటిస్ట్ గ్లెన్‌ఫోర్డ్‌ని హిప్నటైజ్ చేసి అతని పూర్వ జన్మల గురించిన వివరాలు అతని ద్వారానే రాబట్టాడు. స్కాటిష్ ఇంగ్లీష్ యాసతో మాట్లాడి, తను పూర్వజన్మలో చార్లెస్ స్టీవర్డ్ అనే పియానో. టీచర్‌నని చెప్పాడు. మరో అయిదుగురు డాక్టర్లు చూస్తుండగా పియానోని వాయించాడు. తర్వాత దాన్ని టేప్‌రికార్డర్‌లో విన్న ఓపియానో నిపుణుడు, పియానోని అంత బాగా వాయించగలిగే వారు అరుదని సర్టిఫై చేసాడు.

గ్లెన్‌ఫోర్డ్‌కి నిజానికి పియానో వాయించటం రానేరాదు!

తర్వాత విచారిస్తే 1774-1812 మధ్య స్కాట్‌లేండ్‌లో ఎల్‌జిన్ అనే చోట నిజంగా చార్లెస్ స్టీవర్డ్ అనే పియానో టీచర్ వుండేవాడని తెలిసింది!!


—సత్యాదేవి

*


మేనక

# దాసరి నారాయణరావు

## నా సినిమా గెలుపు-ఓటమి నాదే బాధ్యత



దాసరి నారాయణరావు.

ఈ పేరు అయిదుకోట్ల ఆంధ్రులకు సుపరిచితం. తన చుట్టూ క్రమ్మిన మేఘాన్ని అసాధారణ తేజస్సుతో, శక్తివంతమైన తన కిరణాలతో ఆ మేఘాన్ని ఛేదించి వెలికి చొచ్చుకు వస్తాడు సూర్యుడు. నల్లని మబ్బుని తొలగించుకుని దానిపై మల్లెపువ్వుల్లాంటి స్వచ్ఛమైన తెల్లని అక్షరాలతో వెన్నెల్లా మెరుస్తూ చలనచిత్రాల పతాక శీర్షికల్లో, వాటి తాలూకు ప్రచార సాధనాల్లో కనిపిస్తాడు, దాసరి నారాయణరావు.

### చీకట్లోనుంచి వెలుగులోకి

'నీ చుట్టూ వున్న చీకటి-ఎంత చిన్నదైనా చిరు దీపాన్ని వెలిగించి ఆ చీకట్లో వెలుగుని నింపమన్నాడు రవీంద్రనాథ టాగోర్. ఈ సిద్ధాంతాన్ని నమ్మిన యువకుడు దాసరి నారాయణరావు. దీన్ని పాటిస్తున్న వ్యక్తి దాసరి నారాయణరావు.

ఆయన చీకట్లోంచి వెలుగులోకి వచ్చారు. అంచెలంచెలుగా పైకి వచ్చారు. కష్టపడి వచ్చారు. కృషితో ఎదిగారు అయితే ఎదిగిన యీ మనిషి చాలా మందిలా తన పురోభివృద్ధికి కారకులైన వారిని మరచిపోలేరు. మరచిపోలేడు. ఆయన తత్వం అటువంటిది. ఆయన వ్యక్తిత్వం అంత గొప్పది. ఇది పొగడ్త కాదు. నారాయణరావుని ఎరిగున్న ఎవరైనా యీ సత్యాన్ని అంగీకరిస్తారు.

### నటుడు అవాలనుకొని

విద్యార్థి దశలో వుండగా, తానేనాడూ దర్శకుణ్ణి కావాలని ఆయన అనుకోలేదు. నాటకాలు రాసేవాడు, ఆడేవాడు. ఆ ఉత్సాహం, వయసు అటువంటివి. పుట్టింది పాలకొల్లులో అయినా డిగ్రీ చదువు హైదరాబాద్‌లో డిగ్రీ అయిం తర్వాత ఉద్యోగం కూడా అక్కడే. శ్రీమతి పద్మతో పరిచయం అయింది కూడా అక్కడే! ఆమె సహచర్యంలో ఆయన ఉత్సాహం, ఉత్తేజం రెట్టింపు అయ్యాయి. నాటకాల్లో ఉన్న అనుభవాన్ని పురస్కరించుకొని నటుడు కావాలని మద్రాసు వచ్చారు.


అన్నీ మనం అనుకున్నట్లుగా జరగవు. అలా జరిగితే మనిషి దేవుడై వుండేవాడు. నటుడు కావాలనుకున్న నారాయణరావు సహాయ దర్శకుడయ్యారు. ఆ తర్వాత తన ప్రతిభా విశేషాలతో భీమ్‌సింగ్, నందనరావు వంటి అనుభవజ్ఞులైన దర్శకుల వద్ద సహకార దర్శకుడయ్యారు.

ఈ పరిశ్రమలో రాజకీయాలు వున్నాయి. రాజకీయాలు మనుషుల జీవితాల్ని తలక్రిందులు చేస్తాయి. ఈ పరిశ్రమలో ఒక మనిషికి ఎంత అనుభవం వున్నా, వారి ప్రతిభను గుర్తించకుండా పైకి రానీయకుండా చేయగల మహానుభావులున్నారు. కాని, నారాయణరావు వంటి ఒక శక్తి (ఫోర్స్)ని అణగదొక్క లేక పోయిన కొందరున్నా ఆ వ్యక్తిలోని శక్తిని గమనించి నిర్మాత, 'రాఘవ' ఆయనకు దర్శకుడుగా అవకాశం కల్పించారు.

### మంచి రచయిత మంచి దర్శకుడు

దర్శకత్వం వహించిన తొలి చిత్రం 'తాత మనవడు' తోనే నారాయణరావు ప్రజ్ఞా పాటవాలు పరిశ్రమలోని వారికీ, ప్రేక్షకులకి అర్థం అయ్యాయి ఆయన దర్శకుడు కావడానికి ముందు రచయిత. ఆ రచయితగా ఉన్నప్పుడే జర్నలిస్టుగా సినిమా పత్రికల్లో నిర్మాణాత్మకమైన వ్యాసాలు రాసేవారు. ఒక మంచి రచయిత ఒక మంచి దర్శకుడు అవుతారు, అని దాసరి నారాయణరావు నిరూపించారు.

'తాత-మనవడు'కు ఆయన



"బొబ్బిలిపులి" సెట్లో

రాసిన మాటలు ముత్యాలమూటలై నిలిచాయి. ప్రేక్షకుడి మనసుని ఆలోచనల్లో ముంచెత్తాయి గుండె లోతుల్లోకి వెళ్ళి ఎవరిని వారు ప్రశ్నించుకొనే చిత్రమది.

అందులో ఒక పాట వుంది.

కావచ్చును. అయినా అందులో నారాయణరావు ఆలోచన వుంది. ఆవేశం వుంది. అనిర్వచనీయమైన అనుభూతి వుంది. ఆ భావావేశమే నారాయణరెడ్డి పాటగా వచ్చింది.

ఇది ఒక దశాబ్దం కిందటి

## అవకాశానికి రాత్రి-పగలు అనేవి లేవు. అది ఎప్పుడైనా తలుపు తట్టొచ్చు

ఇప్పటికీ నాకది జ్ఞాపకం వుంది.

"అనుబంధం ఆత్మీయత అంతా ఒక బూటకం ఆత్మ తృప్తికై మనుషులు ఆడుకొనే నాటకం. వింత నాటకం" అది డాక్టర్ సి. నారాయణరెడ్డి రాసినదే

సంగతి :

దర్శకుడుగా ఆయన జీవితం ప్రారంభించిన యీ దశాబ్ది కాలంలోను ఎన్నో విజయాలను సాధించారు. అపజయాలను ఎదుర్కొన్నారు. విజయం లభించినపుడు పొంగిపోవడం అపజయం ఎదురైనపుడు కృంగిపోవడం ఆయన తత్వం కాదు. ఆయన గెలుపుకీ ఓటమికీ ఆయనే బాధ్యుడు. గెలుపు తనకీ ఓటమిని ఇతరులపైన రుద్దే స్వభావం కాదు. ధైర్యం ఆయన సొత్తు. ముందడుగు ఆయన ధ్యేయం.

ఆశయ సాధనలో ఆయన జీవితం ఎన్నో మలుపులు తిరిగింది. రాత్రింబగళ్లు పని చేయడం ప్రారంభించారు. దాసరిగారిని ఒకసారి ఒకాయన అడిగారు. "పగలు చేయడానికీ, రాత్రి పడుకోవడానికీ కదా, మరి మీరు రాత్రింబగళ్ళు పని చేస్తారేమిటీ?" అని అందుకాయన సమాధానం. "అవకాశానికి పగలూ, రాత్రి అనేతేడావుండదు. అది ఏవేళ వచ్చినా అందుకోవాలి మనం. లేకపోతే మనం జీవితం అంతా పడుకోవలసి వుంటుంది" అని.


### విశాల హృదయం


ఉదయం 6 గంటలనుంచి రాత్రి 2 గంటలవరకు విర్విరామంగా పరిశ్రమిస్తూనే వుంటారాయన. స్క్రిప్టురాస్తూ, షూటింగ్ చేస్తూ, మ్యూజిక్ రిహార్సల్స్‌లో పాల్గొంటూ-యిలా రోజులో 20 గంటలు తను నమ్మిన వృత్తికి తనను నమ్ముకున్న నిర్మాతలకు వినియోగిస్తున్నారు. దర్శకుడుగా నారాయణరావు ఎదిగారు వ్యక్తిగా పెరిగారు. తన అసిస్టెంట్స్ కూడా పెరగాలనే ధ్యేయం ఆయనకుంది.


దుర్గా నాగేశ్వరరావు, కోటారెడ్డి, రేలంగి నరసింహారావు, రాజాచంద్రలకు దర్శకులుగా అవకాశాలను కల్పించారు. వచ్చిన అవకాశాలను వారు సద్వినియోగం చేసుకున్నారు. పెరిగారు

హిందీ ప్రేమాభిషేకం సెట్స్‌పై.









ప్రేమాభిషేకం నట్ స్నా

ధవళసత్యంకూడా దా స రి గా రి శిష్యుడే। ఇప్పుడు ఆయన మరో శిష్యుడు నందం హరిశ్చంద్రరావు 1982 లో విజయా మాధవీ సంస్థ

నిర్మాతల ఆ చిత్రాలకు స్క్రిప్టు తానే రాసి యివ్వడం-వారి అభివృద్ధిని కాంక్షించే ఆయిన విశాల హృదయం సుభోదకమవుతుంది

## నటుడ్ని కావాలన్న కోరిక దర్శకుడ్నయింతరువాత తీరింది

ద్వారా దర్శకుడుగా పరిచయం కాబోతున్నాడు.

తిన సహాయకులకు దర్శకులుగా అవకాశం కల్పించిన



### కొత్త మలుపులు

కిందటి సంవత్సరం వచ్చిన 'సర్దార్ పాపారాయుడు' చిత్రంలో చాలాకాలం తర్వాత 'నటరత్న' యన్. టి. ఆర్‌కి ఒక మహోన్నత పాత్ర నుసృష్టించి నటుడుగా ఆయన ప్రతిభ, సామర్థ్యాలను మరోసారి వెలికి లాగారు.

'ప్రేమాభిషేకం' చిత్రం ద్వారా నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావుగారికి అత్యున్నత స్థానాన్ని కల్పించారు.

'ప్రేమాభిషేకం' నాగేశ్వరరావుగారికీ అన్నపూర్ణా స్టూడియోస్‌కీ మాత్రమే కాదు, దర్శకుడుగా, రచయితగా శ్రీ దాసరి జీవితంలోపెద్ద మలుపు తెచ్చిపెట్టింది.

అవార్డులు, పతకాలు ఆయనకి కొత్తకాదు.

ఆయన రాబోయే చిత్రాల విజయ పతాకకు ముందు సూచనగా, చిహ్నంగా వచ్చిందని మేము అనుకొంటున్నాము

బొబ్బిలిపులి, కృష్ణార్జునులు, మేఘసందేశం చిత్రాలు దాసరి నారాయణరావు ప్రతిష్ఠను ఇనుమడింపచేసే చిత్రాలుగా అంతా భావిస్తున్నారు.

– మోహన్ కుమార్

* * *

# అభిమానులంతా పెళ్ళాడ్డానికి ఎగబడితే ఎలా?

-శ్రీదేవి

నటీమణులకు ప్రేమలేఖలు రాయడం అభిమానులకు సరదా! ప్రేమలేఖలురాసి వాటిని అతి జాగ్రత్తగా ఆయా తారలకు పోస్టు చేసి, ఆనక ఆ సంగతి శుభ్రంగా మర్చిపోతారు కొందరు అభిమానులు. మరి కొందరు అదే పనిగా, ఇంటి చూరుకు అంటుకు పోయి, ఆ నటి నుండి ఓ జవాబు వస్తుందా అని ఎదురుచూస్తూ వుంటారు.

ఈ అభిమానులెంత కష్టపడి, భావ కవిత్వం, ప్రేమ పైత్యం, ఉత్తరాల్లో ఒలికించినా నటీమణులు ఏ మాత్రం పట్టించుకోరు. సర్దాగా నవ్వేసి ఊరుకుంటారు. ఈ సంగతి అభిమానులకూ తెలుసు.

కానీ కొందరు సీరియస్ అభిమానులు వుంటారు. వాళ్లు ప్రతీదీ యమ సీరియస్‌గా తీసేసుకుంటారు. అలాంటి అభిమాని ఒకరు శ్రీదేవి సినిమాల్ని ఒక్కోటి పదేసిసార్లు చూసేసి, అర్జంటుగా ప్రేమలేఖలురాయడం మొదలు పెట్టాడట. ఆ విచిత్ర అభిమాని ఉపాఖ్యానం ఏమిటో శ్రీదేవి చెబుతుంది వినండి:

నార్త్ ఆర్కాట్ ప్రక్కనున్న ఒక గ్రామంలో అభిమాని ఒకడు మాటిమాటికీ మా నాన్నగారికి ఉత్తరాలు రాస్తుండేవారు.


"నా దగ్గర రెండు లక్షలు వున్నాయి నేనేదయినా వ్యాపారం చెయ్యాలనుకుంటున్నాను. అందుకు మీరు సహకరించాలని కోరుతున్నాను మరియు మీ అమ్మాయి శ్రీదేవిని నాకిచ్చి వివాహం చెయ్యాలి. నేను మీ అమ్మాయిని కష్టపెట్టకుండా, బహు జాగ్రత్తిగా చూసుకుంటాను" వగైరా వగైరా విషయాలతో ఏమిటేమిటో రాసేవాడు.

మా నాన్నగారు ఆ ఉత్తరాల్ని చదివి, చింపి అవతల పారేశేవారు. ఓసారి ఉత్తరంలో తను ఫలానా తేదీన మద్రాసుకు అమ్మతో మా యింటికి వస్తున్నట్టు రాశాడు. అలవాటుప్రకారం మా నాన్నగారు ఆ ఉత్తరాన్ని చింపేశారు. అంత సీరియస్‌గా పట్టించుకోకుండా!

ఓ రోజు పాంటూ, షర్ట్, టై, కూలింగ్‌గ్లాస్, భుజానికి ఎయిర్ బ్యాగ్ వేసుకుని, ఓనల్లటి వ్యక్తి, ఓ ముసలావిడతో మా యింటికి వచ్చారు. వాళ్ళెవరో తెలియక మా నాన్నగారు తెల్లబోయారు.

మా నాన్నగారి క్వొశ్చన్ మార్క్ ముఖంచూసి ఆ వ్యక్తి నవ్వుతూ "నేనెవరో తెలియడం లేదు నేనండీ మీకు ఉత్తరం రాశానుగదా చదవలేదా?" తటపటాయిస్తూ అన్నాడు ఆ వ్యక్తి. మా నాన్నగారికి పరిస్థితి అర్థమయింది. అతన్ని కూర్చోపెట్టి, వివరాలు అడగడం మొదలు పెట్టారు.

వాళ్ళు అలా మాట్లాడుకుంటూ




వుండగా, మా అమ్మగారు వాళ్ళ దగ్గరకు వెళ్ళి, ఆ అభిమాని అమ్మతో "ఏవమ్మా! నీ కొడుక్కి బుద్ధిలేకపోతే నీకూ బుద్ధిలేదా? పెండ్లికొడుకులకోసం మేమేదో అల్లాడిపోతున్నట్టు పరిగెట్టుకు వచ్చేశారు. మీకు బుద్ధీ జ్ఞానంలేదూ! బొట్టుపెట్టి పిల్చినట్టు, పెట్టె బేడాతో వచ్చారు పోండి" అంటూ వాళ్ళమీద విరుచుకుపడింది. దెబ్బకి అదిరిపోయారు తల్లీకొడుకులు.

ఇంత రాద్ధాంతం జరుగుతున్నా ఆ వ్యక్తి మాత్రం తన కూలింగ్‌గ్లాస్ తియ్యలేదు. మా నాన్నగారికి సందేహంవచ్చి, చటుక్కుమని, అతని కూలింగ్ గ్లాసుని లాగేశారు. ఇంకేముంది పెళ్ళికొడుక్కి ఒక కన్నులేదు. పెట్టే బేడాని వాళ్ళచేతికిచ్చి "ఇలాంటి పిచ్చి పిచ్చి పనులు మరెపుడూ చెయ్యకండి మేము కాబట్టి నోటితో చెప్పాం. అందరూ అలా చెయ్యరు జాగ్రత్త" అని వాళ్ళను పంపించేశారు.

ఆ వ్యక్తి మాకు ఉత్తరాలు రాయడం, ఇంటికి రావడం వంటి విషయాలు నాకు తెలియవు. తర్వాత నాన్నగారు చెప్పడంతో, నవ్వాపుకోలేకపోయాను. ఇప్పటికీ ఆ సంగతి జ్ఞాపకాని కొచ్చినప్పుడల్లా నవ్వు తెరలు తెరలుగా వస్తుంది. అంతకన్నా మరేం చెయ్యగలను. ✻



## పాఠకుల ఫీచర్




### శంకరా!

నేను మా ఫ్రెండ్స్ ఏది ధర్మం? ఏది న్యాయం? సినిమా చూస్తున్నాం.

సినిమాలో జె. వి. సోమయాజులుగారు జడ్జి పాత్రను ధరించారు. ఆయన యింతివరకు వేసిన పాత్రలన్నీ శాస్త్రీయ సద్బ్రాహ్మణ పాత్రలే.

వాటికి విరుద్ధంగా యీ సినిమాలో ఆయన జడ్జి పాత్రలో కనిపించారు. సినిమాలో శ్రీ సోమయాజులు కోర్టులో మొట్టమొదట ప్రత్యక్షమయ్యే సీను వచ్చింది. అంతే వెంటనే హాల్లో నుండి ఒకరు.

'యిప్పుడు సోమయాజులు గారు శంకరా అని పాడతారు' అని అనౌన్సు చేస్తున్నట్లు గట్టిగా అన్నారు. అంతే హాలంతా ఒకటే నవ్వులు.

—టి. వి. కృష్ణ (గుంటూరు)

✻



# సినిమా విలన్ల గురించి వాసు, గిరిబాబు గుసగుసలు

అరుణాచలం స్టూడియోలో గోల్కొండ అబ్బులు షూటింగ్ జరుగుతుంది. లంచ్ బ్రేక్ లో దర్శకుడు వాసు, నటుడు గిరిబాబు కుర్చీల్లో కూర్చుని సిగరెట్టుమీద సిగరెట్ ఊదేస్తూ కబుర్లలోకి దిగారు.



ముందు కాస్సేపు మద్రాసు క్లైమేట్ మీద, తర్వాత అకాల వర్షాలు దాని హేతువులమీద మాట్లాడేసుకుని, అర్థం కానట్టు కూర్చున్న నాకేసి ఓసారి జాలిగా చూసి, యింట్రెస్టుగా మాట్లాడ్డం మొదలెట్టారు.

"అసలు సినిమాల్లో విలన్స్ ఎందుకంత కఠోరంగా వికృతంగా నవ్వుతారు" అడిగారు వాసు.

"గిరిబాబు జవాబుగా గట్టిగా నవ్వుతారని ఆశించాను. ఆయన అలాంటి ప్రయత్నం ఏదీ చెయ్యక "మరో విషయం ఏమిటంటే ఫలానావాడు విలన్ పాత్ర వేస్తున్నాడంటే, మేకప్ మెన్ కూడా మారుమాట్లాడకుండా ఓ కోరమీసం, బుగ్గన పుట్టుమచ్చ, గళ్ళలుంగీ, బెత్తెడు వెడల్పున్న బెల్టు....ఓహ్....వగైరా హంగులన్నింటినీ మనిషికి పులిమేస్తాడు. ఇక వాడా రంగులన్నీ పులుముకుని సెట్ కి వచ్చి ఏ కార్యంచేసినా ముందు "అహ్హహ్హా" అంటూ వికటాట్టహాసం చేసి, యాక్టింగ్ మొదలెడతాడు. ఏవిటో" వాపోయారు గిరిబాబు.

"మీరు మొదట్లో అంతగట్టిగానే నవ్వి, నటించేవారు?" అన్నారు వాసు.

"నేనెప్పుడూ అంత ఘోరంగా నవ్వలేదు. నేను మైల్డ్ విలన్ని!" సమర్థించుకున్నారు గిరిబాబు.

"డ్యూయెట్స్ పాడే విలన్ కి కూడా వంకిరి మీసం పెట్టి, క్రూరంగా కనబడేటట్టు చేస్తారు. అలా ఎందుకో" వాసు డౌట్!

"విలన్ అంటే ఓ రెడీమేడ్ రూపం అందరి దృష్టిలో ముందే మెదులుతుందేమో?" గిరిబాబు ఉవాచ.

## ఆర్. నాగేశ్వరరావు

"సోషల్ పిక్చర్స్ లో ఆర్. నాగేశ్వరరావులాంటి విలన్ ని నేనింతవరకూ చూడలేదు. విలన్ కి ఫాలోయింగ్ ప్రారంభం అయింది ఆయనతోనే" వాసు గతంలోకి వెళ్ళారు.

"ఎస్! ఆర్. నాగేశ్వరరావు లాంటి గొప్ప విలన్ ని మర్చిపోవడం ఎవరి తరమూకాదు. అప్పుడు విజయవాడ అలంకార్ థియేటర్ లో "ఇల్లరికం" చిత్రం ఆడుతున్న రోజులు. ఆర్. నాగేశ్వరరావుగారు తెరమీద కనబడిన వెంటనే హాలంతా చప్పట్లతోను ఈలతోను మార్మోగిపోయేది.

## భయంతో వణికిపోయేవాడ్ని

నేను 'దొంగరాముడు' చిత్రం చూసి ఎన్నో ఏళ్ళయింది. ఆ చిత్ర కథను మర్చిపోయాను గాని, ఆర్. నాగేశ్వరరావు నటన్ని మాత్రం నేటికీ నా కన్నుకు గట్టినట్టేవుంది

అలాగే 'శభాష్ రాముడు' చిత్రంలో ఒక్కొక్క సన్నివేశంలో ఆర్. నాగేశ్వరరావు గుడ్లెర్రజేసి హుంకరించి, భూమి బ్రద్దలయ్యేటట్లు నడుస్తుంటే చూసి భయంతో వణికిపోయేవాడిని. సూట్, ఫెల్ట్ హాట్, పైపు, సైడ్ లాక్స్ తో ఇలతెత్తు ఆర్. నాగేశ్వరరావును చూస్తే గుండెలు దడదడలాడేవి. 1958వ సంవత్సరంలోనే ఆయన 'సైడ్ లాక్స్ ని' చిత్రరంగంలో ప్రవేశపెట్టారు. అన్నారు గిరిబాబు కీ' యిచ్చినట్టు మాట్లాడుతూ—

"యూ ఆర్ రైట్" వంత పాడారు వాసు.

"అప్పుడు విలన్ పాత్రధారులకు ఎంతో ప్రాముఖ్యత, ప్రాధాన్యత వుండేది. పబ్లిసిటీపోస్టర్ లో హీరో హీరోయిన్స్ తో పాటు, విలన్స్ ని కూడా అదే సైజులో వేసేవారు" అన్నారు గిరిబాబు.

"మన ఆర్. నాగేశ్వరరావుకు సమవుజ్జీ హిందీ విలన్ ప్రాణ్" అన్నారు వాసు.

"కొంతవరకే. ప్రాణ్ విలన్ పాత్రతో యిప్పుడు 'స్టైల్' అయ్యారు. కానీ ఆర్ నాగేశ్వర రావు బ్రతికి వున్నంత కాలం మహోజ్జ్వలంగా వెలిగారు. ఆయ



నతో సమానంగా పోల్చడానికి ఎవరూలేరు!" అన్నారు కాస్త ఆవేశంగా గిరిబాబు.

మౌనంగా తలాడించారువాసు.

"అయినా నాకు తెలియకడుగు తాను. అసలు సినిమాలోహీరోలు ఎన్ని కష్టాలొచ్చినా, ఎంత మంది తన్నడానికి వచ్చినా, భూమి పెటేలుమని బ్రద్దలవుతున్నా. చెక్కుచెదరని చిరునవ్వుతో ఎలా వుంటాడబ్బా?...పైగా ధర్మం, న్యాయం నీతి అంటూ ఒకటే గొడవ పెడతాడు" గిరిబాబుకిచిన్న డౌట్ వచ్చింది

"మరి హీరో అంటే అంతే" సింపుల్ జవాబు వచ్చింది.

"ఒకే వైపు హీరో పాత్రలు వెయ్యడం కంటే రకరకాల విలన్ పాత్రల్ని ధరించడంలోనే గులాబ్ జాం తిన్నంత మజా వుంది. థ్రిల్ వుంది. అడ్వంచర్ వుంది."

గిరిబాబు కాలర్ పైకి ఎత్తుతా కనిపించింది. కానీ ఆ ప్రయత్నం చెయ్యక, ఓ త్రిబుల్ ఫైవ్ సిగరెట్ వెలిగించి, రింగులు రింగులుగా పొగ వదలడం మొదలు పెట్టారు.

"చాలా విషయాలు మాట్లాడారు" అన్నాను.

"అంతా వాసుగారి ఇన్స్పిరేషన్. ఆయన ప్రక్కనుంటే, నా వాగ్ధార ఆపడం ఆదిశేషుడి తరమా?" అన్నారు.

నిజమేనంటూ శెలవు తీసుకున్నాను.

-ఎల్యూ నారాయణ్రావ్

* * *

# రాజేష్‌ఖన్నా రూంలో అమితాబ్

అయ్యా! నిజానిజాల సంగతి నాకు తెలియదుగాని, ఈమధ్య విన్న సంఘటన ఒకటి చెబుతాను. వినండేం!

అమితాబ్ బచ్చన్ మద్రాసుకు ఎప్పుడొచ్చినా 'తాజ్ కోరమాండల్' హోటల్‌లో దిగుతాడు. రాజేష్‌ఖన్నా మద్రాసుకువచ్చినప్పుడల్లా 'చోళ' హోటల్‌లో బస చేస్తాడు.



ఈమధ్య అమితాబ్ బచ్చన్ మద్రాసుకువచ్చినప్పుడు 'తాజ్'లో ఆయనకి వచ్చే 'సూట్' దొరకనందువలన, తిన్నగా 'చోళ' హోటల్‌కి వచ్చి రూం కావాలని అడిగారు. అక్కడా ఆయనకి నచ్చే రూంలు లేవు, రాజేష్‌ఖన్నా సాధారణంగా బసచేసే 'సూట్' తప్ప. ఆ సంగతే అమితాబ్‌కి చెప్పారు. "సరే. ఆ 'సూట్'ని నాకివ్వండి' అన్నాడు అమితాబ్. ఇప్పుడప్పుడే రాజేష్‌ఖన్నా వచ్చే సూచనలు లేకపోవడంతో ఆ సూట్‌ని అమితాబ్‌కి కేటాయించారు హోటల్ నిర్వాహకులు. అంతవరకూ బాగానే వుంది కానీ, ఆ మర్నాడే రాజేష్‌ఖన్నా హఠాత్తుగా బొంబాయినుండి ఊడిపడి, తిన్నగా హోటల్‌కి వచ్చి తన రూంను అమితాబ్‌కు యివ్వడం తెలిసి కోపంతో భగ్గుమన్నాడు.

"నా రూంను ఆయన కెలా యిచ్చార"ని అడిగాడు.

"మీరీ మధ్యరాలేదు కాబట్టి.." అంటూ చేతులు నులుముకున్నాడు మేనేజర్.

"నేనింకా ఆ రూంను వెకేట్ చెయ్యలేదు. బిల్లుకూడా సెటిల్ చెయ్యలేదు. అలాంటప్పుడు, నా అనుమతి లేకుండా రూంను ఆయనకివ్వడంలో మీ ఉద్దేశ్యం ఏమిటి?" అంటూ గద్దించాడు.

ఇలా వాగ్వివాదం సాగుతుండగా, హోటల్ నిర్వాహకులు గబగబా అమితాబ్ బచ్చన్ దగ్గరకు వెళ్ళి, తమ పరిస్థితిని చెప్పుకున్నారు.

"ఆ గొడవలేవీ నాకు తెలియదు ఇలా రూమ్ యిచ్చి, యిలా ఖాళీ చెయ్యమంటారేమిటి?" అంటూ బోలెడు



విసుక్కున్నాడు.

"అది కాదండీ. మరేమో.." మేనేజర్ నీళ్ళు నములుతుండగా, "మీకెంత డబ్బు కావాల్సినా యిస్తాను. నన్ను విసిగించకండి. యిక పొండి!" అన్నాడు అమితాబ్.

"ఆయన రూం ఖాళీ చెయ్యాల్సిందే!" అంటూ రాజేష్‌ఖన్నా భీష్మించుకున్నాడు. తాడో పేడో తేల్చుకుందాం అన్నట్టు.

హోటల్ నిర్వాహకులు మళ్ళీ అమితాబ్ దగ్గరకు పరిగెత్తి, గుండెలు బాదుకుని, ఎట్టకేలకి అమితాబ్‌ని ఖాళీ చేయించడానికి ఒప్పించారు.

అదివిన్న రాజేష్ ఖన్నా, ఫక్కున నవ్వి "నేనే గెలిచాను. నేనే గెలిచాను. ఇక ఆ రూంలో ఆయన్నే వుండమనండి.

నేనూ ఒక కాలంలో గొప్పగా వెలిగాను. తనకి పవర్ వుంది కాబట్టి ఎలాపడితే అలా ప్రవర్తించకూడదు కదా! అందుకే అంత పట్టుపట్టాను. సరేగాని, యికనుండైనా నా అనుమతి లేకుండా నా రూంను పరులకి




యివ్వకండి" అని ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ తెల్లబోయి చూస్తున్న మేనేజర్ భుజాన్ని తట్టి, తన గదివైపు అడుగు వేశాడు రాజేష్‌ఖన్నా.

*

# తెనాలి రామలింగడుగా నటించాలనివుంది

**-రాజబాబు**



వయసైఆరు యేళ్ళకే 507 చిత్రాల్ని పూర్తిచేసిన అద్భుత వ్యక్తి. తెరమీద కవిపించి ప్రేక్షకుల్లో దబదబ చప్పట్లనీ, పకపక వికవికల్ని సృష్టించగల నవ్వులగని, ఎందరికో గుప్త దానాలు, సన్మానాలుచేసి, హాయిగా విట్టూర్పగలిగే సంతుష్టజీవి శ్రీ రాజబాబుని 'కల్పనా హౌస్'లో జరుగుతున్న 'జగ్గు' షూటింగ్‌లో కలసి-

"ఆరోగ్యం ఎలా వుంద"ని అడిగాను. నా పరామర్శకు కృతజ్ఞతలందజేస్తూ "నాదెప్పుడూ మీడియం హెల్త్‌లెండి! ఐ యామ్ ఓ.కే." అన్నారు రాజబాబు తన ఫేమస్ నవ్వును చిందిస్తూ.

ప్రస్తుతం రాజబాబు నటిస్తున్న కాంతమ్మ-కనకయ్య, లవ్ బర్డ్స్, రాధమ్మ మొగుడు, జగ్గు, ఆంధ్ర కేసరి చిత్రాలు విడుదల కావడానికి సిద్ధంగా వున్నాయి.

"ప్రేక్షకుల ఆదరాభిమానాలు, దీవెనలు నాకున్నంతవరకు నాకేమీ కాదు" అన్నారు మౌనంగా కూర్చున్న నాకేసి చూస్తూ.

**జీవితలక్ష్యం**

"చిత్ర నిర్మాణం తలపెట్టే ఆలోచన వుందా?" అని అడిగాను.

"ఇప్పట్లో ఆ ఆలోచన లేదు లెండి. కానీ నా మిత్రుడు శ్రీ ప్రసాద్ 'గౌరి', 'అపర తెనాలి రామలింగడు' చిత్రాల్ని తీయబోతున్నాడు. ఆ రెండింటిలో నేనే నటిస్తాను.

"'అపర తెనాలి రామలింగడు' చిత్రంలో నటించడమే నా జీవితాశయం. ఆ చిత్రంలో నటించిన తర్వాత నేను నటించడం మానేసినా, చచ్చిపోయినా ఫర్వాలేదు" అన్నారు రాజబాబు ఉద్వేగంతో. ఆ పాత్రమీద ఆయనకెంత మక్కువో ఆ కళ్ళలో ద్యోతకమవుతుంది.

**ముక్కలుముక్కలు చేస్తున్నారు**

ప్రస్తుతం సినీ రంగంలో కమేడియన్ పాత్ర ఎలా వుంటుందని అడిగాను. అందుకు రాజబాబు నిట్టూర్చి,

"ఇంతకుముందు చిత్రాలలో హాస్యం కథకి అంటుకునివుండేది. కాబట్టే కామెడీ బాగా పేలి, ఆ సంభాషణలు ప్రేక్షకుల గుండెలో హత్తుకుపోయేవి.

రానురాను పరిశ్రమలో కమెడియన్స్ సంఖ్య ఎక్కువయింది. ఆఖరికి వెయ్యి రెండువేలకి కూడా నటించడానికి ముందుకు వచ్చే కమెడియన్స్ వున్నారు. అందువల్ల ఒక హాస్యపాత్రని ముక్కలు ముక్కలుగా నరికి నలుగురికి యిస్తున్నారు. అలాంటప్పుడు హాస్యం ఎక్కడనుండి వస్తుంది" అన్నారు రాజబాబు.

**రెండు కథలు రెడీ**

ప్రస్తుతం రాజబాబు వద్ద ప్రపంచ ప్రఖ్యాత హాస్యనటులు 'లారల్, హార్డీ' సబ్జెక్ట్స్‌మీద రెండు కథలు వున్నాయి. ఆయన వ్రాసినవే! సంభాషణలకు తక్కువ ప్రాముఖ్యతనిచ్చి, ప్రధానంగా నటనకు సంబంధించిన విధంగా ఆ కథల్ని వ్రాశానని చెప్పారు ఎవరైనా ముందుకు వస్తే, తనే దర్శకత్వం వహించి, నటించాలన్న కోరికను వ్యక్తం చేశారు.

"ఔట్ డోర్‌లో, గుంపులుగా గుమిగూడిన జనాలమధ్య నిలబడి నటించరా?" అంటే, "సజీవమైన నటన ఎక్కడనుండి వస్తుంది? అందువల్ల ఆర్టిస్టుల 'వేల్యూ' పోతుంది. ఇంకా యింకా పోతుంది" అనే రాజబాబు, ఆర్టిస్టు బాగా పేరులో వున్నప్పుడే రిటైర్డ్ అవ్వడం మంచిది: అని అభిప్రాయపడుతున్నారు.

నిర్మాత క్షేమాన్ని కోరే శ్రీ రాజబాబు తెలుగు ప్రేక్షకులకి త్వరలో 'అపర తెనాలి రామలింగడు'గా దర్శనమిస్తాడని ఆశిద్దాం!

-ఎల్యూ నారాయణ్రావ్


* * *

## వాచీ వైరాగ్యం

వర్ధమాన నటుడు విజయకాంత్‌కి స్వంత వాచీ లేదట. ఉన్నా కట్టుకోడానికి ఇష్టపడడట.


ఒకవేళ షూటింగ్ సందర్భంలో కావల్సి వస్తే, తన స్నేహితుల వాచీని తీసుకుని, ధరించి, నటించి, తిరిగి యిచ్చేస్తాడు. ఇతనికింత వాచీ వైరాగ్యం ఎందుకో?

*





శ్రీదేవి



ఒక చిత్రం ఫెయిల్ అయితే కారణం దర్శకుడు, హీరో, హీరోయిన్ అంటారు. సక్సెస్ అయితే యూనిట్ మొత్తానికి పేరు వస్తుంది. యిదెలా సంభవమండీ?
—కె. నాగేంద్రరావు (ఒంగోలు)

సినిమా సక్సెస్ అయితే యూనిట్‌లోని అందర్నీ అభినందిస్తారు ఫెయిల్ అయితే యూనిట్‌ని ఎవరు అభినందిస్తారు ❋



శ్రీదేవిగారూ : మీ అభిమానులపై మి అభిప్రాయం ఏమిటి?
– జి. అంబదాస్ (సిరిసిల్లా)

నా నటనలో ఏవైనా లోటుపాట్లు ఉంటే నాకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ, నా నటజీవితం మరింత అభివృద్ధి పొందడానికి సహకరిస్తున్న నా అభిమానులమీద నాకు మంచి అభిప్రాయం ఉంది. ❋



అగ్రనటులైన అక్కినేని-యన్.టి.ఆర్.లపై మీ అభిప్రాయం ఏమిటి?
—కె రాధాకృష్ణ (కల్లూరు)

మహానటులు ❋

# జవాబులు ✿ జవాబులు



నాట్యమయూరి జయప్రద గారూ ! హిందీ చిత్ర రంగంపై మీ అభిప్రాయం చెప్పగలరా?
—ఎం.డి.తాజ్ (మిర్యాలగూడెం)

అభిప్రాయం చెప్పగలిగేటంత స్థాయికి నేనింకా ఎదగలేదు. ❋



జయప్రదగారూ ! మీ అసలు పేరేమిటి? ఈ సంవత్సరంలో ఎన్ని చిత్రాల్లో నటించదలుచుకున్నారు.
– ఆర్. వి. నరసింహరాజు (మలికీపురం)


లలితారాణి ప్రస్తుతం పది చిత్రాలకు పైగా నటిస్తున్నాను ❋



నటిగా మీ ఆశయమేమిటి?
—జి వెంకటేశం (అంగడికిష్టారం)

మరిన్ని మంచి పాత్రలు ధరించి, మీ ఆదరాభిమానాలను మరింతగా సంపాదించుకోవాలనే! ❋

జయప్రద




సినీ 'మా'అందాలు
ఆంధ్రభూమి
సినిమా పత్రిక

## స్టూడియో సంచారం

# గోపాలకృష్ణుడు



అక్కినేని, అల్లు రామలింగయ్య 'గోపాలకృష్ణుడు'

అన్నపూర్ణ స్టూడియోలో ఘుమఘుమలాడుతున్న వంటకాల వాసన ఆ ప్రాంతమంతా వ్యాపించింది. అందరికీ నోరూరించే ఆ వంటకాలేమిటోనని ఉవ్విళ్ళూరుతూ మూడో ఫ్లోర్‌లోకి అడుగు పెట్టేసరికి అందమైన బంగళా సెట్లో ఓ ప్రక్కగా డైనింగ్ టేబుల్ కనబడింది.

టేబుల్ చుట్టూ కుర్చీలు, ప్రక్కనే ఫ్రిజ్, వాష్ బేసిన్, అద్దాల బీరువాలో అందంగా పేర్చిన పింగాణీ ప్లేట్లు, టేబుల్ పైన వెండి పాత్రలు, వెండి గ్లాసులు. పాత్రల్లో నోరూరించే వాసనతో చేపలకూర, మసాలతో వేయించిన ఫ్రైమటన్, ద్రాక్ష పళ్ళ గుత్తులు, ఆపిల్ పళ్ళు, ఐస్‌క్రీం. ఓహ్. ఒకటేమిటి యింకా ఎన్నెన్నో వంటకాలు చూడగానే తినాలనిపించేట్టుగా వున్నాయి. కాని తినేందుకు వీలు లేకపోయింది.

### నోరూరుతుందా

నైసుగా భోంచేస్తున్న గోపాలకృష్ణుడు. అతని ప్రక్కనే ఆబగా అన్నం తింటున్న అల్లు రామలింగయ్య టేబుల్ ముందు కన్పించాడు.

అన్నంలో చేప పులుసు కలుపుకుంటూ అక్కినేనితో 'ఏం బాబూ. నువ్వు సరేనంటే వాళ్ళతో మాట్లాడి పెళ్ళిసంబంధం ఏర్పాటు చేస్తాను' అన్నాడు అల్లు రామలింగయ్య.

'అది నిజమే అనుకో అంకుల్. నాకు అర్జంటుగా హైదరాబాద్‌లో అర్జంట్ మీటింగ్ వుంది. వసంత ఏమిటది. ఏమిటి వసంత్ అని అల్లువైపు చూస్తూ అడుగుతారు అక్కినేని


"యిదా తోక ముక్క బాబూ. మహత్తరంగా వుంటుంది" అని ప్లేటులోనుండి ఓ చేప ముక్కను తీసుకుంటారు అల్లు రామలింగయ్య

చేప ముక్కనే చూస్తున్న అల్లుతో అక్కినేని 'ఏం నోరూరుతుందా' నవ్వుతూ అన్నారు.

### లేబర్ లైపండి బాబూ।

నైసుగా చేపముక్కను తింటున్న అల్లు రామలింగయ్యతో దర్శకుడు కోదండరామిరెడ్డి "మీరు నైసుగా తినొద్దండీ యీ సీన్‌లో. బాగా ఆకలితో వున్నవాడు ఎలా తొందరగా తింటాడో మీరూ ఆ విధంగా తినాలండీ."

గోపాలకృష్ణుడు సెట్లో దర్శకుడు కోదండ రామిరెడ్డి, అక్కినేని



## స్టూడియో సంచారం

అని చేతివేళ్ళను నాకుతున్నట్లుగా చూపెడతాడు.

"అబ్బే అది లేబర్ సైపండి బాబూ!" అని అల్లు జవాబిస్తాడు.

'సార్ రిహార్సల్ అయింది కదా! టేక్ ను ఓ.కె చేద్దామా?' అన్న దర్శకుడితో సరేనన్న అక్కినేని, తిండి ధ్యాసలో పడ్డ అల్లు రామలింగయ్య కాలు గట్టిగా తొక్కి కర్తవ్యం గుర్తుచేశారు.

"ఆ...ఆ ..నువ్వు తేలును తొక్కినట్టు నా కాలును తొక్కుతావా?" అని కాలు పైకి ఎత్తిపెట్టి కుర్చీలో కూర్చున్నారు అల్లు రామలింగయ్య

'ఇంకో టేక్ చూద్దామా?' అన్న దర్శకుడితో 'ఇలా అయితే నా పొట్ట యింతై పోదూ' అంటూ రెండు చేతులతో యాక్షన్‌చేసి చూపెడతారు అల్లు రామలింగయ్య

'చెయ్యి కడుక్కోవడానికి ప్లేటు పెట్టండి' అని అక్కినేని అనడంతోనే అసిస్టెంట్ డైరెక్టర్ ఒకప్లేటు తెచ్చిపెట్టాడు.

### బేబీ కావాలా ?

లైటింగ్ ఎరేంజ్‌మెంట్స్ చూసుకుంటున్న డైరెక్టర్ కోదండరామిరెడ్డి కెమెరామన్‌తో "బేబీని అక్కడ పెడితే ఎలా వుంటుంది సెల్వరాజ్‌గారూ!" అన్నారు.

"సరే సార్! అయితే బేబీని అక్కడపెట్టండి. బేబీని త్వరగా తీసుకురండి" అని సెల్వరాజ్ తన అసిస్టెంట్ వెంకటేశ్వరరావును పురమాయించడంతో బేబీని తీసుకురావడానికి వెళ్ళాడు.

ఎంతసేపటికీ బేబీ రాకపోవడం చూసిన ఓ అభిమాని, "బేబీ ఏదండీ! షూటింగ్‌కు ఆలస్యమవుతుందికదా! కావాలంటే మా బేబీని తీసుకోండి" అంటూ తన భార్య దగ్గరున్న మూడేళ్ళ పాపను తీసుకెళ్ళి దర్శకుడికి యివ్వబోయాడు.

"బేబీ అంటే పాప కాదండి ఫోకసింగ్ లైట్స్‌లో మరీ చిన్న దాన్ని 'బేబీ అంటారు టేబుల్ దగ్గర కొద్దిగా వెలుతురు కావాల్సి వచ్చి చిన్న లైటును అదే బేబీని పెట్టమన్నాను అక్కడ పెట్టారుగా అదే బేబీ" అని లైటును దర్శకుడు చూపెట్టడంతో షూటింగ్ చూడటానికి వచ్చిన ఆ అభిమాని నోరు వెళ్ళబెట్టాడు.

### చదువు తల్లీ

షాట్ ఓ కె. కావడంతో అక్కినేని, అల్లు రామలింగయ్య చేతులు కడుక్కుని ఫ్లోర్ బయటకు వచ్చారు.

ఓల్డ్ గెటప్ మేకప్ మార్చుకునేందుకు వెళ్ళబోతూ సినిమా పత్రికను చూస్తున్న రాధతో "ఏమ్మా తల్లీ! నీకు తెలుగు చదవడం వచ్చా. ఏదీ ఓసారి చదువు తల్లీ" అన్నారు అక్కినేని.

జవాబేమీ చెప్పకుండా నవ్వుతూ కూర్చున్న రాధతో 'నీ ఫొటోలు సినిమా పత్రికలో ఏమైనా పడ్డాయా ఎందుకంటే ఎవరి బొమ్మలు పడితే వాళ్ళు పత్రికలు చూసుకుంటారు. కవర్ పేజీమీద నా ఫొటోవుంది' అని సినిమా పత్రికను అల్లురామలింగయ్యకు జయసుధకు చూపెట్టారు అక్కినేని.

### వుందికాదు వున్నాయి

మళ్ళీ రాధ నుద్దేశించి 'నీ బొమ్మ వుందా'?

'వుంది' రాధ.

'రెండు బొమ్మలు వున్నాయా' అక్కినేని

'వుంది' రాధ జవాబు

'మూడుబొమ్మలు వున్నాయా' అక్కినేని

'వుంది' రాధ జవాబిచ్చింది.

'వుంది కాదు వున్నాయి అనాలి' అన్నారు అక్కినేని.


ఇటీవల అనకాపల్లిలో ఎన్. టి. ఆర్. ఎ ఎన్. ఆర్. అభిమాన సంఘాలమధ్య జరిగిన గొడవలో యిద్దరు అభిమానులు ప్రాణాలుకూడా పోగొట్టుకున్నారు కాలేజీలో చదువుకునే ఆ కుర్రాళ్ళ వయసు యిరవైఒక్క సంవత్సరాలలోపే అభిమానులు అలా దురభిమానం పెంచుకోవడంపట్ల మీ అభిప్రాయం ఏమిటి అని అక్కినేనిగార్ని అడిగాను.

### పాతకక్షలే కారణం

'ఐపిటీమ్‌దె వాళ్ళు అలా కొట్టుకోవాల్సిన పరిస్థితి ఏమిటో? మేమూ మేమూ బాగానేవుంటాం. మధ్యలోవాళ్ళు అలా కొట్టుకోవడంవల్ల వారు సాధించింది ఏమీ లేదుకదా. ఇంతచిన్న వయసులో యిలా అభిమానాలు పెంచుకుని యిటువంటి పరిస్థితులు క్రియేట్ చేస్తారు. అభిమాన సంఘాలవారు కలిసి కట్టుగావుండి ఏదైనా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలి కాని యిలా కక్షలు పెంచుకొని ఏం సాధిద్దామని

ఏవో పాత పగలవల్ల అలా జరిగుంటుందని నా అభిప్రాయం. పాత కక్షలులేందే యిలా హత్యలు జరగవని నా అభిప్రాయం. ఇక ముందు యిలా జరగకుండా

అక్కినేని, అల్లు రామలింగయ్య 'గోపాలకృష్ణుడు'



## స్టూడియో సంచారం

చూడాల్సిన బాధ్యత మేం తీసుకుంటాం' అని అక్కినేని మేకప్ రూంవైపు దారితీసారు.

జ్యోతి ఆర్ట్ క్రియేషన్స్ పతాకంపై భీమవరపు బుచ్చిరెడ్డి నిర్మిస్తున్న 'గోపాల కృష్ణుడు' మార్చి 11 నుండి 23 వరకు జరిగిన మూడో షెడ్యూల్‌లో ముఖ్య సన్నివేశాలను చిత్రీకరించారు.

ఏప్రిల్‌లో జరిగే నాలుగో షెడ్యూల్‌లో నాలుగు పాటల చిత్రీకరణ జరుగుతుందన్నారు



▲ గీత 'శ్రీరాం ఫిలింప్'

▲ గీత, మురళీమోహన్, మోహన్ 'శ్రీరాం ఫిలింప్'



నిర్మాత.

అక్కినేని ద్విపాత్రాభినయం చేసే యీ చిత్రంలో జయసుధ, రాధ, జగ్గయ్య, అల్లు రామలింగయ్య, రమాప్రభ, అత్తిలి లక్ష్మి, ఝాన్సీ ముఖ్య తారాగణం.

మాటలు: సత్యానంద్, పాటలు: వేటూరి, సంగీతం: చక్రవర్తి, కెమెరా: సెల్వరాజ్, ఆర్ట్: భాస్కరరాజు, ఎడిటర్: జి. జి కృష్ణారావు, డాన్స్: సలీం, అసిస్టెంట్ డైరెక్టర్స్ జయకుమార్, అనిల్‌కుమార్, శివకుమార్‌రెడ్డి, నిర్మాణ నిర్వాహణ: బి. అంజిరెడ్డి, స్క్రీన్‌ప్లే దర్శకత్వం: కోదండరామిరెడ్డి.

## గీత ద్విపాత్రాభినయం

ప్రసాద్ స్టూడియో ఫ్లోర్‌లోకి అడుగు పెట్టగానే ఓ పెద్ద సోఫాలో ఒంటరిగా కూర్చుని, డైలాగుల్ని శ్రద్ధగా చదువుకుంటున్నారు మురళీమోహన్. డైలాగుల్ని చదువుతూ, మధ్య మధ్య కళ్ళుమూసుకుని, చదివినదాన్ని గుర్తుపెట్టుకుంటూ, బుద్ధిమంతుడిలా కూర్చున్న ఆయన్ని చూస్తే ఐహూముచ్చట వేస్తుంది.

మరోవైపు రన్నింగ్ రేస్‌లా పచార్లుచేస్తూ, ఉత్రంగా డైలాగుల్ని గట్టిగా చదివేస్తూ, నానా హంగామ చేసేస్తున్నాడు నటుడు మోహన్.

దర్శకుడు, నిర్మాత, ఛాయాగ్రాహకుడు శ్రీ జానకిరాం లైటింగ్ ఏర్పాట్లతో కుస్తీ పడుతుండగా, వాటినన్నిటినీ, మహా

## స్టూడియో సంచారం

రాణిలా కూర్చుని తిలకిస్తుంది గీత. ఆ చిత్రంలో ద్విపాత్రాభినయం చేస్తుందలెండి.

దర్శకుడు శ్రీ జానకిరాం లోగడ 'నిజం నిరూపిస్తా' చిత్రాన్ని మరో 5 కన్నడ చిత్రాలకి దర్శకత్వం వహించారు. ఇది ఆయన ఏడవ చిత్రం.

చిత్రానికి నిర్మాత తనే అవడంవల్ల. పైపెచ్చు ఛాయాగ్రహణాన్ని చేపట్టినందువల్ల, ఆపైన దర్శకత్వం వహించడం వల్ల ప్రతీ ఫ్రేమ్‌ని చాలా జాగ్రత్తగా, శ్రైం తీసుకుని అతిశ్రద్ధగా తీస్తున్నారు.

ఆ చిత్రానికి మాటలు, పాటలు సమకూర్చిన శ్రీ గోపి, చిత్రం యితివృత్తం గురించి మాట్లాడుతూ, ఇది క్రైమ్, సస్పెన్స్, ఫామిలీ సెంటిమెంట్స్‌తో కూడిన చిత్రమని చెప్పారు.

### మానాన్న చచ్చాడు

డైలాగుల్ని సీరియస్‌గా చదివేస్తున్న మోహన్ దగ్గరకువెళ్ళి "మహాశయా! ఏమిటి. తెగ నటించేస్తున్నారు?" అని.

"మా నాన్న చచ్చిపోయాడు" అన్నాడు ఫకఫకా నవ్వుతూ! నా క్వశ్చన్‌మార్క్ ముఖం చూసి, "అదేనండి సినిమాలో మా నాన్న పాత్ర చచ్చిపోతుంది. ఆ తర్వాత బిజినెస్ వ్యవహారాలు నేను చూస్తాను. కొన్నాళ్ళకు మా అన్నయ్య వచ్చాక, బాధ్యతని ఆయనకి వప్పగించేస్తాను" అన్నాడు.

"అదా సంగతి" అన్నాను

"అవునవును అదే సంగతిలెండి" అంటూ డెరక్టర్ జానకిరాం మోహన్, మురళీమోహన్‌లను పిలిచారు షాట్ రెడీ అంటూ!

ఒక రిహార్సల్ చేశారు. రిహార్సల్‌లో కుశ్రంగా తన డైలాగుల్ని మర్చిపోయాడు మోహన్. అసిస్టెంట్ డైరక్టర్ కాస్సేపు అతనితో కుస్తీపడిన తర్వాత డైలాగులు వచ్చాయి మోహన్‌కి

"ఎస్ రెడీ... స్టార్ట్ సౌండ్" కాస్త గట్టిగానే అరిచారు -డైరక్టర్.

మురళీమోహన్ చేయి పట్టుకుని ఆఫీసుగదిలోకి తీసుకు వచ్చి కుర్చీలో కూర్చోబెట్టి" "నువ్వు ఆ సీట్లో కూర్చుంటేనే నాకానందం అన్నయ్యా?" అన్నాడు తమ్ముడు మోహన్ ఆప్యాయంగా

"అదేవిటి తమ్ముడూ అలా అంటావ్" అన్నాడు అన్నయ్య వాత్సల్యంగా?

"అవునన్నయ్యా! నాన్నగారు పోయాక ఈ ఆఫీసు భారాన్ని మొయ్యలేక చాలా బాధపడ్డాను. నువ్వొచ్చావ్ నా భారం తగ్గింది అబ్బ!! ఇంతకాలం ఈ ఆఫీసు వ్యవహారాల్ని ఎలా మేనేజ్ చేశానో నాకే తెలియదు" అన్నాడు తమ్ముడు తలపట్టుకుంటూ.

"ఐయామ్ ప్రౌడ్ అఫ్ యూ తమ్ముడూ!" అన్నాడు అన్నయ్య గర్వం తమ్ముడికేసి చూస్తూ.

### డబ్బుకావాలి

"అన్నయ్య! నాదో చిన్న రిక్వస్టు" అడిగాడు తమ్ముడు.

"చెప్పు తమ్ముడూ! నీ కోరిక నేదీ కాదనను" అన్నయ్య భరోసా.

"నాన్నగారు ఆస్పత్రిలో వున్నప్పుడు, ఆయన ఆరోగ్యం త్వరగా నయం అయితే పేదలకు వస్త్రదానం చేస్తానని మొక్కుకున్నాను. అందుకని డబ్బు కావాలి" నసిగాడు తమ్ముడు.

"ఎంతకావాలి"

"మన అంతస్తుకు తగ్గట్టు చేయాలంటే కనీసం పాతిక వేలయినా కావాలి" అన్నాడు తమ్ముడు

'ఓ. కే' అని, ఫోన్‌లో సెక్రటరీని పిలిచి "పాతికవేలు తీసుకు రండి" అని ఆర్డర్ యిచ్చాడు అన్నయ్య.


"సెక్రటరీ గీత పాతికవేలు తీసుకువచ్చి, మురళీమోహన్



కృష్ణంరాజు, సత్యనారాయణ అల్లురామలింగయ్య, గిరిబాబు 'జగ్గు'

## హిందీ క్రేజ్ లేదు

'చట్టానికి కళ్ళు లేవు' చిత్రాన్ని హిందీలో 'అంధా కానూన్'గా తీస్తున్నారు కదా! అందులో నేను నటిస్తున్నాను. నేను బెంగుళూరులో వున్నవాడిని కనుక హిందీలో డైలాగులు చెప్పడానికి నాకేం బాధనిపించదు. కానీ



మేకప్ వేసుకోను. బ్రహ్మాండమైన కాస్ట్యూమ్స్ వేసుకోను. అసలు సిసలు రజనీకాంత్‌లానే నటిస్తానని కండిషన్ పెట్టాను ఓ కే. అన్నారు. "హిందీ చిత్రాలద్వారా హిందీ మార్కెట్టును పట్టేసి, జేబులో దాచేసుకోవాలన్న పేరాశ నాకు లేదోచ్!" అంటున్నాడు రజనీకాంత్. ❋

## స్టూడియో సంచారం

చిత్రంలో మురళీమోహన్, మోహన్ ప్రభాకరరెడ్డి, గీత, పుష్పలత, సారధి. జయశ్రీ మొదలగువారు పాల్గొంటున్నారు.

మాటలు, పాటలు : గోపి, సంగీతం, రమేష్‌నాయుడు, దర్శక నిర్మాత, ఛాయాగ్రాహకుడు జానకిరాం।

# అద్దాలభవంతిని పగులకొట్టిన శోభన్

ఎ. వి. ఎం. స్టూడియో తొమ్మిదో ఫ్లోర్‌కి వెళ్ళేసరికి, అక్కడ వాతావరణం యమ టెన్షన్‌లో వుంది ఛాయాగ్రహకుడు శ్రీ లక్ష్మణ్‌గోరే లైటింగ్‌తో కుస్తీలు పడుతున్నారు స్టంట్ డైరక్టర్స్ బాబూ రమేష్, సింగ్ తమ అసిస్టెంట్స్‌కి ఎలా, ఎన్ని విధాల తన్నుకోవచ్చునో అన్ని రకాల సలహాల్ని యిస్తున్నారు, "దున్నేస్తాం బాస్!" అన్నట్టు అసిస్టెంట్స్‌తో ఉత్సాహంతో ఉవ్విళ్ళూరుతున్నారు.

ఓ కుర్చీలో శోభన్‌బాబు కూర్చుని, చేతుల్ని మసాజ్ చేసుకుంటూ, ఎప్పుడెప్పుడు దుండగుల్ని ఉతికేద్దామా అన్న జోరులో వున్నారు. శోభన్‌బాబు ఫైటింగ్స్‌ని చాలా చలాగ్గా చేస్తారు. స్టంట్ డైరక్టర్ ఆదేశానుసారం ఏమాత్రం ఫిలిం వేస్టు చెయ్యకుండా, మొదటి టేకులోనే ఓ. కె చెయ్యగల సమర్థుడు శోభన్‌బాబు.

శోభన్‌బాబు దుండగులతో ఫైటింగ్ చెయ్యడానికి కారణభూతురాలైన విజయశాంతి ఓ కుర్చీలో సుతారంగా కూర్చుని, మరింత సుతారంగా జ్యూస్ ని తాగుతుంది. పాపం అబలకదా। అప్పుడప్పుడూ అలసిపోయినప్పుడల్లా, యిలాంటి జ్యూస్ ఉప



▲ శ్రీనాధ్ మూవీస్ వర్కింగ్ స్టిల్



▼ రావికొండలరావు 'మనసా కవ్వించకే'


కిస్తుంది. మురళీమోహన్ మోహన్‌కి యిస్తాడు. మోహన్ ఆ డబ్బుని మరొకరికి యిచ్చే లోపు దర్శకుడు 'కట్' అన్నారు.

నెమ్మదిగా మోహన్ దగ్గరకు వెళ్ళి. నోట్ల కట్టల్ని లాక్కుని చూస్తే, కిందా పైనా వందరూపాయల నోట్లుతప్ప. మధ్యలో తెల్లకాగితాలు చల్లగా నవ్వుతూ దర్శనమిచ్చాయి.

మురళీమోహన్. మోహన్, దర్శకుడు నాకేసిచూసి నవ్వుతున్నారు. నేను నవ్వుతూ ఫ్లోర్ బయటి వచ్చేసాను.

కలర్‌లో నిర్మించే ఈ

## స్టూడియో సంచారం



విజయశాంతి 'శ్రీనాథ్ మూవీస్'

చాలాలు జరగాల్సిందే.

### గ్లాస్ బ్రేకింగ్ ఫైట్స్

మూడు హైస్పీడ్ కెమెరాల్ని సిద్ధంచేసి వుంచారు లక్ష్మణ్‌గోరే. ది మామూలు ఢిష్యుం ఢిష్యుం యుద్ధాలుకావు దళసరి గాజు తలుపుల్ని పగలగొట్టి, యుద్ధంచేసే అత్యంత సాహసోపేతమైన సన్నివేశం.

ఏమాత్రం తప్పినా అనుకున్న ఎఫెక్టురాదు అనుభవజ్ఞుడైన లక్ష్మణ్‌గోరేకి యిలాంటివి కొట్టినపిండి. అయినా ఆయన అతి జాగ్రత్తగా అన్నీ సిద్ధం చేసుకుని, దర్శకులు రామినీడు గారి వైపు రెడీ అన్నట్టు చూశారు.

డైరెక్టర్ రెడీ అనడంతో శోభన్ ఒక్క దూకులో లేచి నిలబడి, దెబ్బకి మీరంతా చిత్తు అన్నట్టు దుండగులకేసి ఓసారి నవ్వుతూ చూసి తన పొజిషన్‌లోకి వెళ్ళి నిలబడ్డారు.

"స్టార్ట్ ! ఆక్షన్ !" అరుపు వినిపించింది. కెమేరా స్టార్టయింది.

### ఆగు ఆగు!

ఆగమేఘాల మీద శోభన్ బాబు (లాయర్) పరుగున వచ్చారు. అంత దూకుడుగా వస్తున్న శోభన్‌ని 'ఆగు ఆగు' అంటూ ఎత్తైన దళసరి గ్లాస్‌డోర్ అడ్డుకుంది. అసహనంగా లోనికి తొంగి చూశాడు.

### రక్తం సలసల

అక్కడ జరుగుతున్న, యింకా స్పేపట్లో జరగబోయే ఘోరం అతని నిలువెల్లా ఆగ్రహావేశంలో వూపివేసింది. రక్తం సలసల ఫెళఫెళ కాగిపోయి, ఆ ఎఫెక్టుతో కళ్ళు ఎఱ్ఱబడ్డాయి. ఉద్రేకం ఆకాశానికందేదే. కాని పైన ఫ్లోర్ కప్పు వుండడంతో దాన్ని తాకింది.

### విజయశాంతి రేప్

లోపల విజయశాంతిని దుండగులు రేప్ చేయబోతున్నారు. రేప్‌కి ఎప్పుడూ స్పెషాలిటీవుంది కాబట్టి, దాన్ని చిత్రీకరించడానికై ప్రత్యేకంగా ఓ కెమేరా షెపిని చేస్తోంది.

జగ్గు' వర్కింగ్ స్టిల్



## స్టూడియో సంచారం

ఇక ఏమాత్రం ఆలస్యం చేసినా విజయశాంతిని రేప్ చేసేస్తారు. బలం అంతా ఉపయోగించి గ్లాసు డోర్‌ని తెరచే ప్రయత్నం చేశాడు శోభన్ లాభంలేక పోయింది.

ఫెళ ఫెళ

బాగా వెనక్కి వెనక్కి వెళ్ళి, ప్రళయకాల ఝంఝా మారుతంలా, వింటినుండి సాగిన బాణంలా దూసుకువచ్చి, గ్లాసు డోరును తాకాడు. భూనభాలు బ్రద్దలైనట్టు గాజు తలుపులు ముక్కలు ముక్కలుగా విరిగిపోయాయి. అలా దూసుకుంటూ వచ్చి దుండగులమీద పిడుగులా వచ్చిపడ్డారు శోభన్.

దుండగులు రేప్ సంగతిని వాయిదా వేసి, శోభన్‌తో కలబడ్డారు. ఇక చూడండి నాయనా! ఆ హాహాకారాలు, ఆర్తనాదాలు,

అరుపులు, పెళిలింపులు, గర్జింపులు. రకరకాల శబ్దాలతో భియంకరమైన పోరాటం మొదలయింది.

"కట్" అన్నారు రామినీడు బాగా ఫైటింగ్ చేశారయ్యా అని మెచ్చుకుని. హమ్మయ్యా అని శోభన్‌బాబు, విజయశాంతి వెళ్ళి కుర్చీలో కూర్చున్నారు

చిరంజీవి 'టింగురంగడు'





శ్రీగంగ, మురళీమోహన్, 'శ్రీనాథ్ మూవీస్'

### 12 అద్దాలు

ఈ సన్నివేశంలో మొత్తం 12 గ్లాసెస్‌ని యుద్ధం పేరుతో పగులగొట్టారు. ఒక్కొక్క గ్లాస్ పరిమాణం ఆరడుగుల ఎత్తు నాలుగడుగుల వెడల్పు. గగుర్పాటు చెందే ఈ ఫైటింగ్ సీన్ ఈ పిక్చర్‌లో ముఖ్యాకర్షణగా వుంటుందని వేరే చెప్పనవసరం లేదు.

'రెడీ' అనకపోవడంతో, అంతవరకు హాయిగానే సోఫాలో కూర్చుని, ఏర్పాట్లు అన్నింటినీ కన్నుల పండుగగా తిలకిస్తున్న అల్లు "త్వరగా కానీండయ్యా. డైలాగులు మర్చిపోతున్నాను" అన్నారు.

'వన్ మినిట్.. వన్ మినిట్' అని జవాబు వచ్చింది నా ప్రక్కనున్న ఒక ప్రొడక్షన్ వ్యక్తి "ఇప్పుడు టైం పన్నెండున్నర

## జగ్గు వేషంలో కృష్ణంరాజు బెదిరింపు

కెమేరామెన్ ఎస్. గోపాలరెడ్డి చాలా ఉత్సాహంతో లైటింగ్ ఏర్పాట్లు చూస్తున్నారు. దర్శకులు పి. చంద్రశేఖరరెడ్డి సీన్‌ని వివరిస్తున్నారు. సత్యనారాయణ, గిరిబాబులకు దర్శకుడు ఎంతటికీ కావస్తోంది కదా! లంచ్ బ్రేక్ తర్వాత అల్లు హాయిగా కాస్సేపు గుర్రు పెడతారు. ఆ తర్వాత అతన్ని లేపడం కష్టం. అందుకే అల్లుగారి సీన్స్‌ని లంచ్ బ్రేక్ ముందే తీస్తున్నారు" అన్నారు.



అక్కినేని, రాధ 'గోపాలకృష్ణుడు'

## నా డ్రైవర్ తిన్నాడా?

నెమ్మదిగా అల్లు లేచి బయటికివెళ్ళి "నా డ్రైవర్ ఎక్కడ!" అన్నారు. ఎవరూ జవాబు యివ్వలేదు. వెంటనే 'నా డ్రైవర్ భోజనం చేసాడా?' అని మళ్ళీ అడిగారు. అంతలో ప్రొడక్షన్ వ్యక్తి పరుగున అక్కడికి వచ్చి "అదుగో మీ డ్రైవర్! హాయిగా భోజనం చేస్తున్నారు. కావలిస్తే మీ స్వంత కళ్ళద్దాలు పెట్టుకుని మరీ చూడండి!" అన్నారు.

అల్లు తృప్తిగా తన డ్రైవర్ కేసి చూసి "నాకు కళ్ళు బానేకన్పిస్తాయి అహ హ' అని నవ్వడంతో అల్లు రామలింగయ్య డ్రైవర్‌కి పోలమారి తల బాదుకుని గ్లాసుడు మంచినీళ్ళు త్రాగేశాడు.

## షాట్ రెడీ

అల్లుగారేరి చంద్రశేఖరరెడ్డి ఆతృత.

"వచ్చితిని మిత్రమా" అంటూ అల్లు దర్జాగానడచి కెమెరా ముందు నిలబడ్డారు.

"రామలింగయ్యగారు! మీ డైలాగు యిది!" అని చదివి వినిపించారు చంద్రశేఖరరెడ్డి.

## ఓయ్ త్రిమూర్తులూ!

కృష్ణంరాజు లోనికి ప్రవేశిస్తూ "ఏటి త్రిమూర్తులు ముగ్గురూ కలిసి మీటింగ్ పెట్టారు" అని ఎంత స్పీడుగా వచ్చారో అంత స్పీడుగా బయటి వెళ్ళి కుర్చీలో కూర్చున్నారు.

సత్యనారాయణ, గిరిబాబు, ఆలు రెడీగా వున్నారు దర్శకుని ఆదేశం కొరకు.

కెమెరామెన్ గోపాలరెడ్డి తలా

## స్టూడియో సంచారం

## కమలహాసన్ సాహసం

కమలహాసన్ కి సాహసాలంటే చాలా యిష్టం. ఓ సారి నల్లటి మేకప్ వేసుకుని "హోటల్ చోళ"లో జరుగుతున్న షూటింగ్‌లో నటిస్తున్నాడు. నటిస్తున్న



వాడు హఠాత్తుగా ఎవరికీ చెప్పకుండా, తనింటికి శుభ్రంగా నడిచి వెళ్ళిపోయాడు. ఆ మధ్య బొంబాయిలో షూటింగ్‌కోసం వెళ్ళినపుడు, మారువేషం వేసుకుని, బ్లాకులో టికెట్ కొని హాయిగా సినిమా చూశాడు. ఇలా చెయ్యడంలో భలే మజా ఉందిలే అంటాడు కమలహాసన్.

సిమ్లా స్పెషల్ అనే చిత్రంలో కమలహాసన్, శేఖర్ నటిస్తున్నారు. ఆ చిత్రంలో మాసిన, చిరిగినబట్టల్తో కమల్ నటించారు. బ్రేక్ సమయంలో కమలహాసన్ బట్టలు మార్చకుండానే శేఖర్ దగ్గరకు వెళ్ళి "నన్ను ఇంటి దగ్గర డ్రాప్ చెయ్యి!" అన్నాడు. శేఖర్ తెల్లబోతూ "ఏమిటి ఈ బట్టల్తోనే?" అన్నాడు. "అవును. పద-పద" అన్నాడు కమల్. ఇద్దరూ స్కూటర్ ఎక్కి మద్రాసు రోడ్డు మీదికి వచ్చేసరికి జనం ఆశ్చర్యంగా చూస్తూ "నిజంగా కమలహాసనే! నిజంగా కమలహాసనే!" అని చెవులు కొరుక్కున్నారట. ❋

## స్టూడియో సంచారం

డించటంతో 'రెడీ' అన్నారు దర్శకుడు. 'క్లాప్ బాయ్' కనబడ్డం లేదు.

"క్లాప్ కొట్టవయ్యా?" అంటూ అరిచారు అల్లురామలింగయ్య. గుండెల్ని అరిచేతుల్తో పట్టుకుని క్లాప్ కొట్టాడు.

"యాక్షన్" దర్శకుడి ఆర్డర్.

అల్లు భయాందోళనల్ని కినబరుస్తూ, "అయ్యో! జగ్గు వచ్చే ముందు వాడి విషయం ఒకసారి ఆలోచించడం మంచిది. వాడ్ని పిలిచి వార్నింగ్ యిస్తాం. సరే. వాడు వినయంగా వినకపోతే!!" అన్నారు. సత్యనారాయణ విషపు చూపులు చూస్తూ, "పులి ప్రమాదకరమైనది సింహం అంతే! కానీ సర్కస్‌లో రింగ్ మాస్టర్ దాన్ని అదుపులో పెట్టి షాన్ చేయిస్తాడు. అలాగే మనమూ వాడ్ని అదుపులో పెట్టాలి" అన్నారు.

"అంతే" అన్నాడు గిరిబాబు.

సరిగ్గా అదే సమయానికి కృష్ణంరాజు హొగరుగా తలెగరేస్తూ వాళ్ళకేసి, హేళనగా చూస్తూ "ఏటి త్రిమూర్తులు ముగ్గురూ కలిసి మీటింగ్ పెట్టారు. ఏటి యిసేషం!" అన్నారు.

"రేయ్ జగ్గూ! మా యిష్ట ప్రకారం మేము నిన్ను నాటకం ఆడమన్నాం-అంతేగాని నీ యిష్ట ప్రకారం కాదు. ఆ సంగతి గుర్తుంచుకో" అన్నారు సత్యనారాయణ.

'స్టేజీ ఎక్కించేవరకే ఆడించే వాడి యిషం! ఎక్కాక ఆడేవాడు ఎలా ఆడినా, తెరవెనక వున్న వాడు ఏమీ చెయ్యలేడు" అన్నాడు జగ్గు.

అక్కడే పొరపాటు పడుతున్నావ్. తెరవెనక వున్నవాడు తెరదించేగలడు. జాగ్రత్త! హెచ్చరించాడు సత్యనారాయణ.

"అంటే మీ ఉద్దేశ్యం!" జగ్గు అడిగాడు.

గిరిబాబు మండిపడుతూ "నిన్ను చినబాబుగా వుండమంటే నా చెల్లెలుతో సరసాలాడతావా?" అన్నాడు.

అంతేగాదు. నువ్వు చినబాబుగా ఎక్కువకాలం నమ్మించలేవు. అంచేత ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా పెద్దావిడ దగ్గరున్న కోటి రూపాయల పెట్టెని కనుక్కొని మాకు చెప్పేయి" అన్నారు అల్లు.

"ఒరి పిచ్చి సన్నాసులూ" అన్నట్టు వాళ్ళకేసిచూసి మీరు నాకు చెప్పడంకాదు. నేను చెప్పినట్లు మీరు వినాలి. వినండి.

ఒకటో విషయం. మేనేజర్ గారి కూతురిపెళ్ళి చెయ్యాలనుకున్నాను. అందుకు రెండు రోజుల్లో యాభై వేలు కావాలి. రెండు, నేను దాని మీద చెయ్యి వేశానని, దీనిమీద చెయ్యివేశానన్న పోసుకోలు మాటలు మీరు మానెయ్యాలి. మూడు, ఆ కోటి రూపాయలు పెట్టె రాగానే నాకు మూడో వంతు యివ్వాలి" అన్నాడు జగ్గు.

"జగ్గూ! మేం తలుచుకుంటే ఏం చేస్తామో తెల్సా!" అన్నాడు సత్యనారాయణ బెదిరిస్తూ.

"మీరు నన్నేమీ చెయ్యలేరు. చినబాబును చంపమంది మీరేనని చెప్పి, నాతోపాటు మిమ్మల్నీ జైలుకు తీసుకుపోతాను. లేదా పూటుగా మందుకొట్టి, యిక్కడనుండే మిమ్మల్ని చినబాబు దగరకి పంపించేస్తాను. జాగ్రత్త!!" అని హుంకరించి బయటికి వెళ్ళిపోయాడు జగ్గు.

"కట్!" అన్నారు దర్శకుడు.


అల్లు రామలింగయ్య "బ్రేక్ లంచ్ బ్రేక్" అంటూ హమ్మింగ్ తీస్తూ బయటికివచ్చి, కారు దగ్గర నిలబడి. "అరేయ్! నా పంచ పట్రా! చెప్పులు పట్రా!! కళ్ళజోడు పట్రా!!!" వరసగా ఆర్డర్స్ జారీ చేసేసరికి. అసిస్టెంట్ పరిగెత్తారు.

కార్లో యింటికి బయలుదేరారు బిజీ అల్లు రామలింగయ్య!!


—వెంకటరావు

—ఎల్యూ నారాయణరావ్

✻ ✻ ✻



రాధిక 'శ్రీ క్రాంతిచిత్ర'



ప్రదీప్, నరేష్‌కుమార్
నాలుగు స్తంభాలాట



'ది గంట్‌లెట్'

హా లీవుడ్‌లో తయారయిన ప్రతీ భారీచిత్రంలో కొద్దోగొప్పో 'స్పెషల్ ఎఫెక్ట్స్' వుంటాయని మనమంతా ఎదురుచూస్తూ వుంటాం. ప్రతీ ఏడాదీ విడుదలైన చిత్రాల్లో స్పెషల్ ఎఫెక్ట్స్ కోసం (విజువల్. సౌండ్‌లకు వేర్వేరుగా) కష్టపడ్డవారి కోసం రెండు ఎకాడెమి ఎవార్డులు కేటాయించారు.

1979లో 'చెక గాస్పర్' అనే వ్యక్తికి 'బైట్ ది బుల్లెట్'

## హాలీవుడ్ స్పెషల్ ఎఫెక్ట్స్

# తుపాకీ కాల్పులకే ఇల్లంతా కూలిపోతుందా?

'ఎక్సోర్సిస్ట్' 'ఎక్సోర్సిస్ట్- పార్ట్ టు-ది హెరిటిక్' చిత్రాలలో అతను స్పెషల్ ఎఫెక్ట్స్ కోసం కష్టపడ్డందుకు గాను అతనికి రెండు ఎకాడెమి ఎవార్డులు లభించేయి.

అయిదున్నర మిలియన్ల డాలర్ల ఖర్చుతో నిర్మించిన 'ది గంట్‌లెట్' (క్లింట్ ఈస్ట్‌వుడ్) చిత్రంలో గ్రాస్ప్ తన ప్రత్యేకమైన నేర్పుని చూపించిన విషయం మనకి తెలుసు. ఈ చిత్రంలో దాదాపు యాభై మంది పోలీసులు 8000 రౌండ్స్‌లో తమ తుపాకులతో పేలుస్తూ ఓ ఇంటిని మొత్తం కూల్చేస్తారు.

నిజానికి ఓ ఇంటిని అలా తుపాకీ కాల్పులతో పడేయడం చాలా కష్టం. దానిక గ్రాస్ప్ మంచి అయిడియాని వుపయోగించేడు. అది; ముందుగా ఆ యింటిని పలచటి చెక్కలతో కట్టించేడు. ఆ తర్వాత ఆ యింటినిండా ఆ చెక్కల్లో 8000 రంధ్రాలని చేసుకుని వాటిల్లో పేలుడు మందు కూరుకుని ఒక్కొక్క రంధ్రం నుంచి ఒక్కొక్క తీగని కట్టుకుంటూ, ఆ తీగ రెండవ చివరలని దూలాలకీ తలుపులకీ కట్టేడు. అన్ని రంధ్రాలూ నిర్ణీత సమయాల్లో పేలే విధంగా కరెంటుతో ఏర్పాటు చేసుకుని ఇంటి వెలుపల ఓ యాభై పోలీసులకు తుపాకులిచ్చి, వాళ్ళు కాలుస్తున్న సమయంలో తను ముందే ఏర్పాటు చేసిన బాంబులన్ని పేల్చే విధంగా కష్టపడ్డాడు.

తుపాకీ కాల్పులకి ఇల్లు మొత్తం పడిపోయినట్టుగా మనం ఫీలవుతాం. అదే చిత్రంలో క్లింట్ నడుపుతున్న ఓ బస్సుని పోలీసులు కాలుస్తారు. (దీనికి కూడా ఇంటిలోలాగానే బస్సులో ఏర్పాటు చేసుకుని) తుపాకీ గుళ్ళ ధాటికి తట్టుకోలేక బస్సు ముక్కముక్కలై పోతున్న షాట్ మనకి ఎంతో అద్భుతమనిపిస్తుంది. ఈ రెండు దృశ్యాలు కేవలం ఏడెనిమిది నిమిషాలు కనబడ్డా వీటి ఖర్చు షుమారు 300,000 డాలర్లుట.

స్పెషల్ ఎఫెక్ట్స్

స్పెషల్ ఎఫెక్ట్స్‌లో గొప్ప సంచలనం 'ది పొసైడాన్ ఎడ్వంచర్', 'టవరింగ్ ఇన్‌ఫెర్నొ', 'ది స్వార్మ్' చిత్రాల ద్వారా సృష్టించిన 'ఇర్విన్ అలెన్' ఓడ తల్లక్రిందులవడం, ఎత్తయిన భవనంలో మంటలూ. హెలీకాప్టర్ ముక్కలైపోవడం, ఓ మైలు పొడవున తేనటీగల తుఫానుతో ప్రళయంగా మారిన నగరం లాంటివి తన చిత్రాల్లో చూపించడం మనం చూశాం.

'ది స్వార్మ్'



## హ్యాపీ బిర్యానీ డే

నటి సుజాత తన పుట్టినరోజు నాడు స్వయంగా బిర్యాని చేసి, తెలిసిన వాళ్ళందరికీ పంపడం అలవాటు. ఈ మధ్య అలాగే చేసింది. బిర్యాని తయారుచేసి, షూటింగ్‌లో వున్న కమలహాసన్, శ్రీప్రియ, నిర్మాత బాలాజీకి టిఫిన్ కారియర్‌లో బిర్యాని పెట్టి స్టూడియోకి పంపించింది. ఎందుకో బయటికి వెళ్ళిన బాలాజీ తిరిగి సెట్‌లోకి వచ్చి కమలహాసన్.



‘ది స్వార్మ్’ అన్న ఇతని న్యూయార్క్‌ని తేనెటీగలు తుఫానులాగా ఆక్రమిస్తాయి. ఈ సన్నివేశంకు గాను

చిన్నచిన్న నల్ల కాగితం ముక్కల్ని పైనుంచి జల్లడం జరిగింది. అదే చిత్రంలో మేఘ రూపంలో వచ్చే

అయితే మాత్రం కుట్టవా? అని అడగవచ్చు. అదే పని ఇక్కడా జరిగింది. కుట్టవని అనుకున్న

ఓ 40 వేల ఈగలవల్ల యూనిట్‌లో వారందరూ గాయపడ్డారుట. అలివియాడెహావిలాండ్ అన్న



‘ది గంట్‌లెట్’

కోట్ల తేనెటీగలు దృశ్యాన్ని ‘ఆప్టికల్ మాటింగ్’ ద్వారా ట్రిక్‌షాట్ చేయబడింది.

ఇక నటీ నటులని తేనెటీగలు కప్పివేసే దృశ్యాలకోసం అమెరికాలో లభించే ఓ 3 లక్షల తేనెటీగలని వాడారు.

వీటిలో ప్రతి ఈగకీ దాని తొండం అతికించివేయడింది.

తార చేతులకి విపరీతమైన గాయాలు ఏర్పడ్డాయి. అయితే యూనిట్‌లోవున్న ప్రతీఒక్కరు

ముందే 50 మిలియన్ల డాలర్లకి ‘లండను లాయిడ్స్’ కంపెనీ ద్వారా ఇన్సూర్ చేయబడ్డారుట.

“ఈ చిత్రాన్ని నిర్మించడంలోనే వ్యయంచేసిన ధనం గూర్చి నేను విచారించడంలేదు



‘ది గంట్‌లెట్’

కాని 3 లక్షల ఈగలని నేను ఈ చిత్రం కోసం దాచుకున్నపుడు అమెరికా నగరంలో వున్న

దొంగలు వాటినే కాజెయ్యాలని వేసిన ప్లాన్‌ల గురించి నేను విచారిస్తున్నాను” అంటాడు ఇర్విన్ ఆలెన్.

—పి. మురళీధర్

* * *

## పత్రికల్లోరాతలకి లక్ష్మి బాధ

గాసిప్ రైటర్స్ అంటే లక్ష్మికి మంట.

“లేనిపోని ఊహాలతో, అబద్ధమైన చెత్తంతా రాసి, అనవసరంగా పదిమందికి అపోహ కలిగించే రాతలు రాయడం కన్నా, నోరుమూసుకుని కూర్చోవడం మంచిది. నిజానిజాలు తెలియ



కుండా, ఫలానా తార ఫలానా దర్శకుడితో తిరుగుతుందని, ఫలానా నటి ఫలానా ప్రొడ్యూసర్ అంటే మక్కువ చూపిస్తుందని, అలాంటి తప్పుడు రాతలు రాసినందువల్ల ఆయా వ్యక్తుల కుటుంబాలలో ఎలాంటి ఉపద్రవాలు సంభవిస్తాయో, రాసిన వాళ్ళకు తెలియవు.

కొందరి కుటుంబాలలో యిలాంటి అబద్ధపు రాతల్ని నిజమని నమ్మి, ఆత్మహత్యా ప్రయత్నాలు కూడా జరిగాయి.

మీకు రాయాలని వుంటే నటీ నటుల నటన గురించి రాయండి. వాళ్ళలో ప్లస్ పాయింట్స్, మైనస్ పాయింట్స్ గురించి రాయండి. నటనలో తప్పులుంటే ఎత్తి చూపండి. బావుందంటే హర్షించండి! అది హెల్తీ జర్నలిజం. అంతేకాకుండా నటీ నటుల ఆంతరంగిక జీవితం గురించి మీ కనవసరం. నిజాలు తెలుసుకోకుండా, సెన్సేషన్‌గా వుంటుందని, గాలి కబుర్లు రాస్తే, అసలు వ్యక్తి మనస్సు ఎంతబాధ పడుతుందో మీకు తెలుసా?” అని ప్రశ్నిస్తుంది నటి లక్ష్మి.

*

---

శ్రీప్రియ, మిగతావాళ్ళు బిర్యాని తినడంచూసి “ఏమిటి విశేషం?” అని అడిగాడు.

“సుజాతకు పుట్టిన రోజట” అన్నాడు కమలహాసన్. ఆ మాట వినగానే గతుక్కుమన్నాడు బాలాజి ఒక్క పరుగున టెలిఫోన్ దగ్గిరకు వెళ్ళి యింటికి ఫోన్‌చేసి, భార్యతో “హ్యాపీ బర్త్ డే డార్లింగ్. మెనీమెనీ హేపీ రిటర్న్స్ ఆఫ్ ది డే!” అన్నాడు బాలాజీ. అందుకామన భార్య రుసరుస లాడుతూ “నేనొకదానిని వున్నానని నాకో పుట్టిన రోజు వుందన్న సంగతిని మీకీనాడైనా గుర్తుకు వచ్చింది. ఫర్వాలేదే?” అన్నది.

అసలు సంగతేమిటంటే నటి సుజాత, బాలాజీ భార్య సుజాత, ఒకే రోజున పుట్టారట. నటి సుజాత బిర్యాని పంపడంతో బాలాజీకి తన భార్య సుజాతే బిర్యానిని పంపించిందని భావించి అభినందనలు చెప్పాడు. చాలా తమాషాగా వుంది కదూ!

*


రాధిక

# కాలుజారి కిందపడితే కామెడీ కారు కిందపడితే ట్రాజెడీ

—జంధ్యాల



కొత్త తారలతోపాటు దర్శకుడిగా పరిచయం అయి, హిట్ కొట్టి మంచి దర్శకుల లిస్ట్‌లో చేరిన సొగసరి మాటల రచయిత జంధ్యాల

ఇటీవల జంధ్యాలని కలిసినప్పుడు "కమర్షియల్ ఫిలింకీ, ఆర్ట్ ఫిలిమ్‌కి తేడాలేదు. కొత్త వాళ్ళతో తీసిన చిత్ర విజయాన్ని బట్టి కమర్షియల్ అవుతుంది. ఉదాహరణకి 'శంకరాభరణం' 'మాభూమి' చెప్పుకోవచ్చు. ఇదంతా ప్రేక్షకుల్లోనే వుంది. ఆర్ట్ ఫిలిమ్ చెయ్యాలన్నా, కమర్షియల్ ఫిలిమ్ చెయ్యాలన్నా, మన దేశంలోనే కాదు మొత్తం ప్రపంచంలో యిదే తీరు' అన్నారు.

## రచయితే దర్శకుడైతే

కొందరి రచయితల దగ్గర నేను విన్నాను, 'వ్రాసింది వ్రాసినట్లు తియ్యరండీ' అని. ఈ రచయిత దర్శకుడిగా మారిన తర్వాత మరి తాను వ్రాసింది వ్రాసినట్టు తీస్తున్నారా? అని అంటే.

"ఒక్కో సమయంలో వ్రాసింది వ్రాసినట్లు తియ్యలేం మార్చాల్సివస్తుంది" అన్నాడు.

"అలా ఎందుకూ?" అంటే

"నటీనటులను బట్టి మార్చుకోవాల్సి వస్తుంది. ఒక్కోసారి వ్రాసిన డైలాగ్‌ను బట్టి సెట్ వుండదు. అప్పుడు కూడా మార్చాల్సివస్తుంది. రచయితే దర్శకుడు అయితే ఎక్కువ అలా జరగదు. ఊహించుకున్నది ఊహించుకున్నట్లే చిత్రీకరిస్తాం" అలా చేస్తేనే ప్రేక్షకులు ఆదరిస్తారు" అన్నారు జంధ్యాల.

"సినిమా మొత్తంలో శబ్దం కంటే దృశ్యం ఎక్కువ వుండాలని ప్రయత్నించాను. అవకాశం వున్నంతవరకు గజిబిజి డైలాగులు మొత్తం ఎత్తేశాను. శంకరాభరణం చిత్రంలో కన్నా అతి తక్కువ డైలాగులు వ్రాయాలనుకున్నాను. కానీ చిత్రం పతాక సన్నివేశంలో కొంచెం అనుకున్న దానికన్నా ఎక్కువ మాటలుపడ్డాయి అనిపించింది. ఏది ఏమయినా యింటలెక్చువల్స్‌కి నచ్చింది నా చిత్రం" అన్నాడు.

## డిగ్నిఫైడ్‌గా వుంటుంది

జంధ్యాలకి బాగా పేరు తెచ్చినవి హాస్య ప్రధానమైన సంభాషణలే. "మరి చిత్రాల్లో మీరెటువంటి హాస్యాన్నియిష్టపడతారు" అని అడిగినప్పుడు.

"కామెడీ ఒక విచిత్రమైన విషయం. రోడ్డుమీద వెళ్ళేవాడు అరిటి పండుమీద కాలేసి క్రింద పడితే నవ్వుతాం అదే ఏ కారు క్రిందపడితే బాధ పడ్తాం. ఈ రెండు చోట్ల మనిషి పడటమే. కానీ నవ్వు ఎప్పుడొస్తుంది? సరైన పాకంలో వుంటేనే. ఏడుపులో నుండి వచ్చిందే కామెడీ రాను రాను మరీ వెకిలిగా తయారయింది.

## కథ మంచిదైతే


స్వతహాగా రచయిత కాబట్టి ఇతరుల కథలకి దర్శకత్వం వహించరా అని అంటే జవాబుగా

"అబ్బే అదేం లేదు. కథ మంచిదైతే ఎవరి కథైనా ఓ. కే. చేస్తాను. ఈ సినిమా పరిశ్రమ పెద్దగోడ. యిందులో సెంటిమెంట్స్ స్థిరపడిపోయాయి. మన తెలుగు దేశం నడి బొడ్డులో ఎంతమంది రచయితలు లేరు.

జంధ్యాలకి రచనలోనూ, దర్శకత్వంలోనూ గురువు అంటూ ఎవ్వరూ లేరు కానీ,

"విశ్వనాధ్" గారికి నేను ఏకలవ్య శిష్యుడులాంటి వాడిని, భమిడిపాటిగారి అభిమానిని అన్నారు జంధ్యాల.

—శశిమోహన్




## న్యూస్ రీల్

# అక్కినేని 'రాముడు కాదు కృష్ణుడు'

లక్ష్మీ ఫిలింస్ కంబైన్స్ పతాకంపై, నిర్మాత ఎన్ ఆర్. అనూరాధాదేవి శ్రీ దాసరి నారాయణరావు దర్శకత్వంలో, శ్రీ ఏ ఎన్నార్ హీరోగా నిర్మిస్తున్న "రాముడు కాదు కృష్ణుడు" చిత్రం

చిత్రంలో మొత్తం 7 పాటలు వున్నాయి. అందులో 2 డిస్కో సాంగ్స్. నటీనట వర్గం:

ఏఎన్నార్, జయసుధ, జయప్రద, సత్యనారాయణ, రావుగోపాలరావు ప్రభాకరరెడ్డి, అల్లురామలింగయ్య.



'రాముడు కాదు కృష్ణుడు' షూటింగ్ ప్రారంభంనాడు జయసుధ, దాసరి

గిరిబాబు, జయంతి, రాజసులోచన. సూర్యకాంతం జయమాలిని మమత.

సాంకేతికవర్గం: సంగీతం: చక్రవర్తి, ఛాయ: వి యస్. ఆర్ స్వామి, ఆర్ట్: భాస్కరరాజు, కూర్పు: కృష్ణంరాజు, నృత్యాలు: సలీం, కో-డైరెక్టర్: రాధాకృష్ణ, నిర్మాత: ఎన్. ఆర్. అనూరాధాదేవి, సమర్పణ. నంగునూరి శ్రీనివాసరావు; కథ, మాటలు, పాటలు, చిత్రానువాదం, దర్శకత్వం: దాసరి నారాయణరావు.



# ఎనిమిది రీళ్లు పూర్తయిన 'చిన్నారి మనసులు'

శరత్‌బాబు, రూప, రాణీ పద్మిని, మదన్, దిలీప్ నటిస్తున్న అశ్వనీ కార్తీక చిత్రవారి వర్ణ చిత్రం "చిన్నారి మనసులు" 8 రీళ్ళు పూర్తయింది

ప్రఖ్యాత దర్శకుడు నిర్మాత శ్రీ ఏ. ఎల్. ఎస్ శ్రీనివాసన్ కుమారుడు శ్రీ ఏ. ఎల్. ఎస్. కన్నప్ప తొలిసారిగా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి బి. వెంకటేశ్వరరావు శ్రీమతి లలితా రమణారావు సమర్పణలో శ్రీమతి డి. సీతాపద్మరాజు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మార్చి 25 కలా పూర్తి

చేయాలని నిర్మాణత బి.ఏ.వి శాండిల్య తెలియజేశారు.

## అత్తకు తగ్గ అల్లుళ్ళు

నాటి అందాల తార వాసంతి లావణ్యా ఆర్ట్స్ పతాకంపై నిర్మించిన పూర్తి వినోదభరిత వర్ణ చిత్రం "అత్తకు తగ్గ అల్లుళ్ళు" ఏప్రిల్‌లో ఆంధ్రాలో లక్ష్మీఫిలింస్ ద్వారా విడుదల కానున్నది.

వయసు పొంగులో ప్రేక్షకులపై పన్నీటి జల్లు కురిపించే పడుచు జంటగా రాధ-మురళీ, విజయశాంతి- సురేష్‌లు నటించారు. అత్త పాత్రలో రాజసులోచన కన్పిస్తుంది.

ఆచార్య ఆత్రేయ విరచితమైన చిత్రంలోని నాలుగు పాటలు, జె.వి. రాఘవులు స్వర కల్పనలో వీనుల విందుగా వున్నాయి.

ఛాయ: లోకేష్, కూర్పు: నరసింహారావు, నిర్వహణ: అంజిరెడ్డి. సమర్పణ: శ్రీనివాస్, దర్శకత్వం: రామనారాయణ



'శ్రీరాం ఫిలింస్' సెట్‌లో గీత, మురళీమోహన్, దర్శక నిర్మాత ఛాయాగ్రాహకుడు జానకిరాం.

## శ్రీరాంఫిలింస్ నూతనచిత్రం

శ్రీరాం ఫిలింస్‌వారు తమ నూతన చిత్రం ప్రారంభోత్సవం ప్రసాద్ స్టూడియోలో మార్చి 24వ జరిగింది.

మొదటి షెడ్యూల్ ఏప్రిల్ 10వ తారీఖువరకు ఔట్‌డోర్‌లో జరుగుతుంది. ఈ షెడ్యూల్‌లో మురళీమోహన్, ప్రభాకరరెడ్డి, మోహన్, గీత పుష్పలత మొదలగువారితో క్లయిమాక్స్‌కు సంబంధించి ఒక పాటను గీత, మురళీమోహన్‌లపై యుగళ గీతాన్ని చిత్రీకరిస్తారు. క్రైమ్, ఫామిలీ సెంటిమెంట్‌తో కూడిన ఈ చిత్రంలో గీత ద్విపాత్రాభినయం చేస్తుంది

ఈ చిత్రంలోమురళీమోహన్, ప్రభాకరరెడ్డి, గీత, మోహన్, పుష్పలత, సారథి, జయశ్రీ మొదలగువారు నటిస్తున్నారు.

మాటలు, పాటలు - గోపి; సంగీతం-రమేష్‌నాయుడు; అసోసియేట్ డైరక్టర్ — సత్తిబాబు; దర్శక, నిర్మాత, ఛాయాగ్రాహకుడు-జానకిరాం.

మురళి, రాధ 'అత్తకు తగ్గ అల్లుళ్ళు'




## మూడుపాత్రల్లో కృష్ణంరాజు

చంద్ర సినీ ఆర్ట్స్ పతాకంపై "పగబట్టిన సింహం" చిత్రం ప్రెస్‌మీట్ యిటీవల పామ్‌గ్రోవ్ హోటల్లో జరిగింది.

నిర్మాత కలిదిండి విశ్వనాథరాజు దర్శకులు పి. చంద్రశేఖరరెడ్డి, సమర్పకులు ఎన్.వి. సుబ్బరాజు, సమావేశానికి హాజరయ్యారు. ఆ సందర్భంలో సమర్పకులు సుబ్బరాజు మాట్లాడుతూ మా చిత్రంలో హీరో కృష్ణంరాజు పోషిస్తున్న మూడు పాత్రలు విభిన్న తరహా పాత్రలు కావడం, ఈ మూడు పాత్రలు యువతరం పాత్రలు కావడం ఓ విశేషం అన్నారు.

ఆరోజు హాజరయిన పత్రికా విలేఖరులందరికీ కృతజ్ఞతలు



"ప్రతిజ్ఞ" ప్రారంభంనాడు

తెలుపుతూ శ్రీ సుబ్బరాజు పగ బట్టిన సింహం చిత్రం విడుదల అనంతరం యిదే యూనిట్ తో "సూపర్ ఎక్స్‌ప్రెస్" అనే చిత్రాన్ని నిర్మించడానికి నిశ్చయించుకున్నట్లుగాను, త్వరలో నటీనటుల వివరాలు తెలియపరుస్తానని చెప్పారు.

# మోహన్‌బాబు 'పతిజ్ఞ' ప్రారంభం

ప్రముఖ నటుడు శ్రీ మోహన్ బాబు తన చలనచిత్ర యాత్రలో ఇప్పటివరకూ విలన్‌గా, కమెడియన్‌గా, క్యారెక్టర్ యాక్టర్‌గా, కథానాయకుడిగా నటించిన 145 చిత్రాలలో ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్న పాత్రలెన్నో వున్నాయి. శివరంజని, సర్దార్ పాపారాయుడు, కేటుగాడు, పాలు నీళ్ళు, కిరాయి రౌడీలు, గృహప్రవేశం.. యిలా లెక్కపెట్టుకుంటూ పోతే చాలా వున్నాయి.

ఎంతసేపూ సినిమాల్లో నటించడమేనా? తనూ ఒక సినిమా తీస్తే ఎలా వుంటుందనిపించి, తర్వాత చాలా బావుంటుందనిపించి, శ్రీ లక్ష్మీప్రసన్న పిక్చర్స్ పతాకంపై తొలిచిత్రంగా 'ప్రతిజ్ఞ' నిర్మించడానికి పూనుకుని, ఆ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, మార్చి 19వ తేదీ రాత్రి 7 గంటలకు "తాజ్ కోరమాండల్" హోటల్ లో తెలుగు, తమిళ, ఆంగ్ల జర్నలిస్టులతో ప్రెస్‌మీట్ పెట్టారు.

సినీ విలేకరులతో మోహన్ బాబు మాట్లాడుతూ "నేను ఎన్నాళ్ళనుండో శ్రీ దాసరి నారాయణరావుతో నా చిత్రానికి వహించమని కోరుతున్నాను ఆయనెంత బిజీగా వుంటారో మనకి తెలిసిందేగదా! ఆయన దర్శకత్వం వహించే 60వ చిత్రం నా చిత్రం అయితే దాంతో ఆనందిస్తానని, ఆయనతో అన్నాను. కానీ బయట చిత్రాలు ఎక్కువగా వుండటంవల్ల, వాళ్ళ మాటను కాదనలేక, నా చిత్రానికి తర్వాత దర్శకత్వం వహిస్తానని అన్నారు. తర్వాత ఆయన సలహాననుసరించి, ఈ చిత్రానికి శ్రీ బోయిన సుబ్బారావును దర్శకత్వం వహించమని కోరాను

## థ్యాంక్స్ టు సత్యానంద్

నా చిత్రానికి సంభాషణల్ని శ్రీ సత్యానంద్‌ని వ్రాయమన్నాను. ఎంతో బిజీగావున్న మిత్రుడు సత్యానంద్ నా మాటను కాదనలేక రాత్రింబవళ్ళు కష్టపడి, అనుకున్న సమయానికి డైలాగుల్ని వ్రాసి యిచ్చారు. అతనికి నా కృతజ్ఞతలు

## ఆత్రేయ అసిస్టెంట్స్

నేను బోయిన సుబ్బారావుగారు అసిస్టెంట్స్‌గా పనిచేస్తున్నప్పుడు, సంభాషణ కోసం, పాటలకోసం ఆత్రేయగారింటికి వెళ్ళి, రాత్రంతా జాగారణచేసి, ఆత్రేయగారు రాసిచ్చిన డైలాగుల్ని తీసుకెళ్ళి, డైరెక్టర్స్‌కి యిచ్చేవాళ్ళం. గురువులాంటి ఆత్రేయగారు అడగ్గానే చక్కటి

రాజశేఖర్, వై. విజయ, సెల్మా 'కన్నెబలి'



## న్యూస్ రీల్

పాటల్ని రాసిచ్చారు.

### గ్రామీణ వాతావరణం

ఈ చిత్రం పూర్తిగా గ్రామీణ వాతావరణంలో. నిర్మితమవుతుంది గ్రామసీమల సౌభాగ్యం, పల్లె పెద్దల రాజకీయం, నిశ్శబ్దంగా, నిస్తేజంగా వారి దౌష్ట్యాలకు బలి అయ్యే అమాయకుల ఆక్రందనలే ఈ చిత్ర యితివృత్తం.

నా అభ్యున్నతికి కారకులైన నా గురుదేవులు శ్రీ దాసరి నారాయణరావు, శ్రీమతి పద్మానారాయణరావుల ఆశీర్వచనంతో పెద్దల అభినందనతో నా ప్రయత్నం జయప్రదం అవుతుందని ఆశిస్తున్నాను" అన్నారు శ్రీ మోహన్ బాబు.

మెంట్ కార్పోరేషన్‌వారి సహకారంతో ప్రముఖ నిర్మాత దర్శకుడు శ్రీ గిడుతూరి సూర్యం 'ఆంధ్రకేసరి ప్రకాశం' డాక్యుమెంటరీ ప్రారంభోత్సవం ఉగాది



'మొండి ఘటం' రికార్డింగ్ సందర్భంలో

## చిరంజీవి మొండిఘటం

మార్చి 20వ తేదీనాడు విజయ డీలక్స్ రికార్డింగ్ థియేటర్‌లో ఉదయం 10-30 నిముషాలకు అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ వారి "మొండిఘటం" చిత్రం సాంగ్స్ రికార్డింగ్ ప్రారంభం అయింది.

"నే మొండి ఘటాన్ని—
గుండె వున్న ఘటాన్ని
తొణకని నిండు ఘటాన్ని—
దొరకని గాలిపటాన్ని"

అన్న పాటను శ్రీ ఆత్రేయ వ్రాయగా, శ్రీ సత్యం సంగీత సారధ్యంలో బాలు, సుశీల గానం చేశారు. ఈ చిత్రం షూటింగ్ ఏప్రిల్ 9నుండి 28వరకు మొదటి షెడ్యూల్ గుంటూరులో జరుగుతుంది.

నటీనటవర్గం : చిరంజీవి. రాధిక, సత్యనారాయణ. గుమ్మడి. ప్రసాద్‌బాబు, రావికొండలరావు, రాళ్ళపల్లి, మణిమాల మొదలైనవారు.

## ఆంధ్రకేసరి ప్రకాశం

ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ... రోజున జరిగింది.

వాసవిసేవా కేంద్రంలో జరిగిన డాక్యుమెంటరీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఫిలిం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ అధ్యక్షులు శ్రీ డి.కె. సమరసింహారెడ్డి క్లాప్ కొట్టగా, రాష్ట్ర ఆర్థిక, సమాచార శాఖా మంత్రి శ్రీ కోన ప్రభాకరరావు కెమెరా స్విచ్ ఆన్ చేసారు. మైనారిటీస్ కమీషన్ అధ్యక్షులు శ్రీ ఆసిఫ్‌పాషా జ్యోతిని వెలిగించగా మొదటి షాటును


'రాముడు కాదు కృష్ణుడు' ప్రారంభం



# న్యూస్ రీల్

దర్శకుడు గిడుతూరి సూర్యం ఆంధ్రకేసరి చిత్రపటంపై చిత్రీకరించారు.

పదిహేను నిమిషాలుపాటు సాగే యీ డాక్యుమెంటరీకి సంగీతం: పి. శేషగిరిరావు. కెమెరా: శేఖర్, స్క్రిప్టు: వల్లభనేని వెంకటేశ్వరరావు, బుర్రకథా రచయిత: శ్రీ ఉప్పలూరి మల్లికార్జునశర్మ నిర్వహిస్తున్నారు.



జయసుధ, అక్కినేని 'రాముడు కాదు కృష్ణుడు'

ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వ్యవహారాల శాఖ డైరెక్టర్ శ్రీ జె.వి. సోమయాజులు వ్యాఖ్యాతగా వ్యవహరిసారు.

"ఆంధ్రకేసరి ప్రకాశం డాక్యుమెంటరీకిగాను చిన్న పకాశంగా మాస్టర్ హరిని ఎన్నుకున్నామని మిగతా వారంతా క్రొత్త వారే వుంటారని, హైదరాబాద్, ఒంగోలు, రాజమండ్రి, మద్రాసు పటణాల్లో చిత్రీకరణ జరుపుతామని దర్శకులు శ్రీ గిడుతూరి సూర్యం తెలియజేసారు.

ప్రారంభోత్సవం రోజున వాసవి సేవాకేంద్రంలోను, ప్రకాశంపంతులు విగ్రహం, రజాకార్ల దర్యలను, హైదరాబాద్ పట్టణంయొక్క దృశ్యాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణోత్సవాలను చిత్రీకరిస్తున్నట్లుగా దర్శకుడు తెలియజేసారు.

డాక్యుమెంటరీ ప్రారంభోత్సవానికిముందు జరిగిన సభా కార్యక్రమంలో ఆర్థిక, సమాచారశాఖ మంత్రి శ్రీ కోన ప్రభాకరరావు, ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ డి.కె. సమరసింహారెడ్డి, మైనారిటీస్ కమీషన్ అధ్యక్షులు శ్రీ ఆసిఫ్ పాషా, శ్రీ పొత్తూరి శీతయ్య గుప్త ప్రకాశం యిన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ స్టడీస్ డైరెక్టర్ శ్రీ టి. సూర్యనారాయణరావుగారు ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు గురించి డాక్యుమెంటరీ నిర్మాత, దర్శకుడు శ్రీ గిడుతూరి సూర్యం గురించి ప్రసంగించారు.


ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారి మేనకోడలు శ్రీమతి అన్నపూర్ణాదేవిగారు నాటి కార్యక్రమానికి ఒంగోలునుండి ప్రత్యేకంగా వచ్చి హాజరవడం అభినందించదగ్గ విషయం.


## వేమనహృదయం

ప్రియధ్వని మాగ్నెటిక్స్ సంస్థ తొలిసారిగా ప్రజాకవి వేమన పద్యాలను 'వేమన హృదయం' పేరుతో 'శృతి' కాసెట్లను విడుదలచేసారు.

వేమన హృదయం గీతాలకు మధురమైన సంగీతాన్ని కూర్చడమేకాక పాటలు పాడిన శ్రీ ఉషాకాంతిను, సౌమిత్రి, రూపనాద్, ప్రీతమ్‌లను కూడా జె.వి. సోమయాజులు అభినందించారు.

రాధ, రాజసులోచన, విజయశాంతి 'అత్తకు తగ్గ అల్లుళ్ళు'.





'మ్యాడ్ మాక్స్' ఆంగ్ల చిత్రంలో ఒక దృశ్యం

## పెదబాబులో నూతనజంట

కామాక్షితాయ్ మూవీస్ పతాకంపై బి. కె మోహన్ నిర్మించిన "పెదబాబు" రొమాంటిక్ వర్ణచిత్రంతో నూతన జంట కృష్ణ మోహన్- లక్ష్మీకళ పరిచయం అవుతున్నారు.

ప్రసాద్‌బాబు, గరగ, డాక్టర్ శివప్రసాద్, పొట్టి వీరయ్య, పి. కె. రెడ్డి, శ్రీలక్ష్మి, శ్రీలేఖ, సుమంగళి, గిరిజారాణి, డబ్బింగ్ జానకి ముఖ్య పాత్రధారులుకాగా కళావాచస్పతి జగయ్య ఓ ప్రత్యేక భూమికను పోషించారు.

ఈ చిత్రానికి పాటలు: డా॥ సి. నారాయణరెడ్డి, సంగీతం: సత్యం. కళ:రంగారావు. కూర్పు:సిహెచ్. వెంకటేశ్వరరావు, స్టిల్స్: శివాజీ. ఛాయ : విజయ్: కథ-నిర్మాత : బి కె మోహన్, సహ నిర్మాత : గణపం రాజారామ్‌రెడ్డి. నిర్వహణ : బయ్యపు రంగారెడ్డి మాటలు, స్క్రీన్ ప్లే- దర్శకత్వం: కామాక్షితాయ్ యూనిట్.



రాధిక.
'శ్రీ క్రాంతిచిత్ర'

## త్వరలో 'పురందరదాసు'

కప్పగపల్లి, దయలచిత, ప్రీతి, పుష్ప, శ్రీదేవి స్వర్ణలత, చిత్ర. ఉమ, ఉత్తర, ప్రమీల, వసుధ, ప్రభావతి, హేమమాలిని, భానుమతి, శాంతిని, రాధ, జ్ఞానేశ్వరి, రమా రాధ పద్మిని, యింతమంది బాలలు నటించిన విజయలక్ష్మి చిత్రవారి "పురందాసు" భక్తిరస చిత్రం త్వరలో విడుదలవుతుంది.

ఆర్. రామ్మూర్తి దర్శకత్వంలో తయారయిన ఈ చిత్రానికి జొన్న సుబ్రహ్మణ్యం, కోగాటి సూర్యనారాయణ. సమర్పణ : జొన్న విజయలక్ష్మి.

❋ ❋ ❋

# సరికొత్త సినిమా పజిల్

## సినిమాపత్రిక బహుమతి రు. 500 సినిమాపత్రిక

సినిమాలపై అభిరుచిని పెంపొందించడానికి 'సినిమా పత్రిక' పాఠకులకు ఒక సరికొత్త 'సినిమా పజిల్'ను ప్రవేశపెడుతున్నాము.

ప్రతి పాఠకుడూ ప్రేక్షకుడేగనక సంభాషణలు, పాటలు గుర్తుపెట్టుకుంటే ఈ పజిల్‌ను పూర్తి చెయ్యడం చాలాసులభం.

ఈ క్రింద కొన్ని మాటలు ఇచ్చాము. ఈ మాటలు విడుదలైన చిత్రాలకు సంబంధించినవై వుంటాయి. ఈ మాటలు ఏ చిత్రంలోవి? ఎవరన్నారు? ఈ వివరాలు క్రిందగళ్ళలో పూర్తిచేసి పంపించాలి. పజిల్ పూర్తి చెయ్యడానికి మరింత సౌకర్యం కోసం సంభాషణలున్న చిత్రాల పేర్లు, నటీనటుల పేర్లు కూడా క్రింద ఇచ్చాము. మీరు చెయ్యవలసిందల్లా—ఈ మాటలు ఏ చిత్రంలో ఎవరన్నారో ఎన్నిక చెయ్యడమే. ఆల్ కరెక్టుగా రాసినవారికి రు. 500 బహుమతి వుంటుంది. ఎక్కువమంది ఆల్‌కరెక్టుగావస్తే బహుమతి మొత్తాన్ని పంచుతాము.

కూపన్ తప్పనిసరిగా పంపించాలి. ఒక్కొక్కరు ఎన్ని కూపన్‌లైనా పంపించవచ్చు. పోస్టులో పోయిన వాటికి మేము బాధ్యులముకాము. గడువు తేదీదాటిన తర్వాత మా ఆఫీసుకువచ్చిన కూపన్‌లు అంగీకరించము. కూపన్ పెన్నుతో స్పష్టంగా పూర్తిచెయ్యాలి. కొట్టివేతలు తుడిపివేతలు వుండరాదు.

డక్కన్‌క్రానికల్ గ్రూప్ ఆఫ్ పబ్లికేషన్స్‌లో పనిచేస్తున్నవారు, వారికి సంబంధించినవారూ ఈ పజిల్ పూర్తి చెయ్యడానికి అనర్హులు.

బహుమతిపై తుది నిర్ణయం ఎడిటర్‌దే. ఈ విషయంపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం వుండదు. ఈ పజిల్‌ను పాఠకులంతా సద్వినియోగం చేసుకోవాలని మనవి.

**కవర్‌మీద ఎడిటర్, సినిమాపజిల్ 36 సరోజినిదేవిరోడ్, సికింద్రాబాదు-500 003 అని తప్పకుండా రాయాలి.**

---

ఎంట్రీ ఫీజు **లేదు** ఎన్నికూపన్‌లైనా పంపించవచ్చు.

---

— ఇక్కడ కత్తిరించండి —

**సినిమా పజిల్ నెం. 9 కూపన్‌లు చేరడానికి ఆఖరు తేది ఏప్రిల్ 22**

| | ఏ చిత్రం? | ఎవరన్నారు? |
|---|---|---|
| 1. నీ రాతంతా ఈ దాతిలో వుంది. | ................ | ............ |
| 2. ఈ దీపం ఆరిపోబోతోంది. | ................ | ............ |
| 3 నువ్వు రాను రాను కొరకరాని కొయ్యవైపోతున్నావు | ................ | ............ |
| 4. మొన్న పీ తద్దినం యివాళ నా తద్దినం. | ................ | ............ |
| 5. ఏ చెట్టులేనిచోట ఆముదపు చెట్టే మహా వృక్షం. | ................ | ............ |

(నటీనటులు : నూతన్ ప్రసాద్, శ్రీప్రియ, మోహన్‌బాబు,
మిక్కిలినేని, రావికొండలరావు)

(సినిమాలు : మరోసీతకథ, పొట్టేలుపున్నమ్మ, గృహప్రవేశం,
ఓ అమ్మకథ, ప్రియబాంధవి)

పేరు ........................................................................

అడ్రసు ........................................................................

— ఇక్కడ కత్తిరించండి —

ఇక్కడ కత్తిరించండి
ఇక్కడ కత్తిరించండి

Edited and published by T. Chandrasekhar Reddy, on behalf of Deccan Chronicle from 36, Sarojini Devi Road, Secunderabad — 3.
Printed at Shilpi Graphics Pvt. Ltd., Secunderabad — 500 003.



▲ శ్రీదేవి, సుజాత 'బంగారు కానుక'




▲ జయసుధ, కృష్ణ 'డాక్టర్-సినీ యాక్టర్'